# శిష్యత్వానికి దర్శనము మరియు వ్యూహం అవసరం.

## చేతి పుస్తకం

కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతోకూడ ఉన్నానని వారితో చెప్పెను. **మత్తయి 28:19-20**

FDM .WORLD

Craig Caster
*Discipleship Takes Vision and Strategy*
in Telugu

(619) 590-1901

info@FDM.world

www.FDM.world

క్రెయిగ్ కాస్టర్ గారి ద్వారా (డిసైపుల్షిప్  టేక్స్ విజన్ మరియు స్ట్రాటజీ) శిష్యత్వానికి దర్శనము మరియు వ్యూహాము అవసరం

ISBN 978-1-7334130-6-0

క్రెయిగ్ కాస్టర్ ద్వారా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ వెర్షన్ కాపీరైట్ © 2022. అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

04192022 పునర్విమర్శ: అన్ని స్క్రిప్చర్ కొటేషన్లు న్యూ కింగ్ జేమ్స్ వెర్షన్ నుండి తీసుకోబడ్డాయి.

థామస్ నెల్సన్ ద్వారా కాపీరైట్ © 1982. అనుమతి ద్వారా ఉపయోగించబడినవి, అన్ని హక్కులను కలిగివున్నాము

కాపీరైట్ © 1960, 1962, 1963, 1968, 1971, 1972, 1973, 1975, 1977, 1995 ది లాక్‌మన్ ద్వారా

పునాది. అనుమతి ద్వారా ఉపయోగించబడుచున్నవి

NIV అని గుర్తించబడిన స్క్రిప్చర్ ఉల్లేఖనాలు పవిత్ర బైబిల్, న్యూ ఇంటర్నేషనల్ నుండి తీసుకోబడ్డాయి

VERSION®, NIV® కాపీరైట్ © 1973, 1978, 1984, 2011 by Biblica, Inc.® అనుమతి ద్వారా

ఉపయోగించబడుచున్నవి. అన్నీ హక్కులు ప్రపంచవ్యాప్తంగా కలిగివున్నాము.

పైన రిజర్వు చేయబడిన కాపీరైట్ కింద హక్కులను పరిమితం చేయకుండా, ఈ ప్రచురణలో ఏ భాగం అయినా-లో ఉన్నా

ప్రింటెడ్ లేదా ఇ-బుక్ ఫార్మాట్, లేదా ఏదైనా ఇతర ప్రచురిత ఉత్పన్నం-పునరుత్పత్తి చేయవచ్చు, నిల్వ చేయవచ్చు లేదా

పునరుద్ధరణ వ్యవస్థలోకి ప్రవేశపెట్టబడింది, లేదా ప్రసారం చేయబడుతుంది, ఏదైనా రూపంలో లేదా ఏదైనా పద్ధతిలోనైనా

ఎలక్ట్రానిక్, మెకానికల్, ఫోటోకాపీ, రికార్డింగ్ లేదా ఇతరత్రా కొరకు, ముందస్తు వ్రాతపూర్వక అనుమతి తప్పక పొందవలయును.

FDM.world ద్వారా ఇతర మెటీరియల్స్

క్రిస్టియన్ ఫౌండేషన్ ట్రూత్స్: ఎ స్ట్రాంగ్ ఫౌండేషన్ ఫర్ ఎ డిసిపుల్ (క్రైస్తవ పునాది సత్యాలు)

క్షమాపణ మరియు సయోధ్య

వివాహము అనేది పరిచర్య - సిరీస్

పేరెంటింగ్ అనేది మినిస్ట్రీ - సిరీస్

యవ్వనులను (టీన్స్) అర్థం చేసుకోవడం - సిరీస్

FDM.world లోని అన్ని వర్క్‌బుక్‌లు వ్యక్తిగత అధ్యయనం కోసం, చిన్న సమూహాల కోసం సిఫార్సు చేయబడ్డాయి

కౌన్సెలింగ్‌లో శిష్యత్వపు సాధనాలు.

# శిష్యత్వానికి దర్శనము మరియు వ్యూహం అవసరం

## చేతి పుస్తకం

కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి, తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను (మత్తయి **28:19-20**).

FDM
.WORLD

**Craig Caster**

***Discipleship Takes Vision and Strategy***

**in Telugu**

# విషయసూచిక


| | |
|---|---|
| పరిచయము | 5 |
| నేటి శిష్యత్వము | 6 |
| సంబంధాల ప్రాధాన్యతలను సరిచేయటము | 9 |
| నిజమైన శిష్యత్వాన్ని అర్థం చేసుకోవడం | 12 |
| క్రీస్తు మాదిరినే అనుసరించాలి | 17 |
| ప్రతి నాయకుడిని శిష్యునిగా తయారు చెయ్యడం | 19 |
| ప్రతి విశ్వాసిని శిష్యునిగా తయారు చెయ్యడం | 22 |
| శిష్యరికపు పనిని ప్రారంభించడము | 28 |
| కార్యాచరణ కోసం పిలుపు | 29 |
| రచయితను గురించి | 31 |

# పరిచయము

తన పిల్లలమైన మనమందరము యేసుప్రభువునకు శిష్యులుగా ఎదగాలనేదే దేవుని ప్రగాడ కోరిక. అయితే ఇది మనకు ఎలా తెలుసు? ప్రభువైన యేసు పరలోకానికి ఆరోహణమవ్వడానికి ముందు తన అపొస్తలులకు ఇచ్చిన సందర్భంలో సమస్త జనులను శిష్యులను తయారు చెయ్యమని మత్తయి 28:19-20 లలో తన చివరి ఆజ్ఞగా ఇది చెప్పబడింది. కుటుంబ శిష్యత్వపు పరిచర్యలు అనే మేము (ఎఫ్.డి.యమ్.-FDM) ఈ గొప్ప ఆజ్ఞను గంభీరంగా స్వీకరించాము, అనేక సంవత్సరాలుగా సంఘ కాపరులను మరియు సాధారణ విశ్వాసులను ఇందుకోసం సంసిద్ధం చేస్తున్నది. శిష్యత్వం అనేది ఒక దర్శనము, ఈ దర్శనమును పొందుకొనే కాపరులకు ఆత్మీయ సహాయం చెయ్యడము, వారికి అప్పగించబడిన నిర్దిష్టమైన వారి సంఘ విశ్వాసులను శిష్యులుగా అభివృద్ధిపరచుటయే లక్ష్యంగా చేసుకొని అవసరమైన వ్యూహాలను సిద్దపరచుటకు సహాయపడుటయే మాచేతి పుస్తకంయొక్క లక్ష్యం. అంతిమంగా, క్రైస్తవులు తమ విశ్వాసంలో పరిణతి చెందడంలోనూ, ఇతరులను శిష్యులుగా చేయుపనిని నేర్చుకోవడంలోనూ సహాయపడాలని మేము కోరుకుంటున్నాము. తద్వారా ప్రభువిచ్చిన ఈగొప్పఆజ్ఞను నెరవేర్చడం జరుగుతుంది.

ప్రభావవంతమైన శిష్యత్వపు పరిచర్య వ్యూహాలను, వాటికీలకమైన ప్రాముఖ్యతనూ మరియు వాటి కొరకైన వాక్యానుసారమైన దృక్పథానిగురించి ఈపుస్తకం తెలియపరుస్తుంది. నేటి నులివెచ్చని క్రైస్తవ సంస్కృతిలో సంఘ నాయకులు ఎదుర్కొంటున్న సమస్యలను మేము అర్థం చేసుకున్నాము. వారి వారి సంబంధిత సంఘాలలో ప్రభువునకు శిష్యులను తయారుచేయుటకు, అందుకు తగిన వ్యూహాలను సిద్ధం చేసుకొనుటకు ప్రాధాన్యతను ఇవ్వాలి, వాటిని ఈవిధంగానే అమలు చెయ్యాలి అని నిర్ణయించడం కష్టమని మాకు తెలుసు. ఈ పనిని చేయుటకు సంఘ నాయకులు సంఘ వేదికమీద నుండి అనేక సార్లు బోధిస్తే మాత్రమే సరిపోతుందని అనివిశ్వసించడం చాల తప్పు. మరియు రకరక పరిచర్యకూటాలు, లేక గృహకూటాలు సమూహాలను కలిగియుండటమే జవాబు అని వారు తలస్తున్నారు. అంతేకాక ఈపనిని తర్ఫీదుపొందని సాధారణ సంఘనాయకుల చేతికి విడిచిపెట్టారు. శిష్యత్వం నిజంగా ప్రభావవంతంగా ఉండడం కోసం మీ సంఘంలోని విశ్వాసులను బలపరచడమే కాకుండా విశ్వాసుల సంఖ్యను కూడా విస్తరించేలా స్పష్టమైన దర్శనం, వ్యూహం, ప్రణాళికలను కలిగిఉండాలి. గొప్ప ఆజ్ఞ అంటే ఇదే, దేవుని రాజ్యాన్ని బలపరచడం, దేవుని రాజ్యాన్ని విస్తరింపచెయ్యడమే ఈగొప్పఆజ్ఞపని.

శిష్యత్వం యొక్క ప్రాముఖ్యతకొరకు, మీ సంఘంలో ఒక కీలకమైన దర్శనాన్నీ కలిగి, స్పష్టమైన వ్యూహాన్నీ అమలు చేయవలసిన అవసరాన్ని గురించిన దేవుని దృక్పథాన్ని ఈ చిన్న పుస్తకం ద్వారా మీకు తెలియపరచాలని మేము ప్రార్థిస్తున్నాము. మొదట మీ నాయకులకు, తరువాత మీ సంఘ సభ్యులకు ఇది అన్వయింపజేయాలి. నిజమైన శిష్యత్వమే దేవుని అభిలాష, అదే మీ సంఘం యొక్క దర్శనంగా ఉండాలి, మీరు ముందుకు సాగడానికి ప్రేరణగా మార్పు చెందాలని మేము ప్రార్థిస్తున్నాము. దేవుడు మీ ప్రయత్నాలనూ, ప్రణాళికలనూ ఆశీర్వదించును గాక!

# నేటి శిష్యత్వము

ప్రభువైన యేసు పరలోకానికి ఆరోహణమవ్వడానికి ముందు, శిష్యులను తయారు చెయ్యాలనీ, దేవుని వాక్యంలో చెప్పబడిన వాటినన్నిటినీ గైకొనునట్లు పరిశుద్ధులందరికి బోధించాలనీ ఆజ్ఞాపించాడు. ఈ విధానమును మొదటగా ప్రభువైన యేసు తన బహిరంగ పరిచర్య సమయంలో సంపూర్ణంగా కనుపరచాడు. ఆతరువాత ఆయన అనుచరులు ఆది సంఘాన్ని స్థాపించారు. క్రైస్తవులముగా, మనకు ఇప్పుడు ఉన్న ప్రధానఆజ్ఞ ఇదే - శిష్యులను తయారు చెయ్యడం. మన దేవుడు ఎవరు? ఆయన కోసం ఏ విధంగా జీవించాలో వారికి బోధించడం, ఇదే విధానాన్ని యుగాంతం వరకు అనుసరించాలని విశ్వాసులందరికీ ఆయన ఇచ్చిన ఆజ్ఞ ఇది. ఇక్కడ భూమి మీద ఉన్నంతకాలము ఇదే మన పరిచర్య. అయితే ప్రస్తుతం ఎన్ని సంఘాలు ప్రభువైన యేసు ఆజ్ఞ విషయంలో సంపూర్ణ అవగాహన కలిగి పనిచేస్తున్నాయి? విచారకరంగా, ఎక్కువ సంఘాలు ఆ విధంగా పనిచెయ్యడం లేదు. ఏం జరుగుతుంది? ఎవరిని లేదా వేటిని మనం నిందించాలి? ఈ పరిస్థితి విషయంలో ఇదివిశ్వాసుల సోమరితనమా? లేదా మనం జీవిస్తున్న ఈలోకంలోని శోధనలను, ఆటంకాలను ఎదుర్కొన్నప్పుడు దేవుని చిత్తానికి మాత్రమే లోబడటానికి ఇష్టపడని పరిస్థితా? లేకమీ సంఘ నాయకత్వం నిందలు వెయ్యటమా?. అయితే అసలు సమస్య అధికమైన సోమరితనం కాదు లేదా మన సంఘములు మరియు గృహాల వెలుపల జరుగుచున్న పరిచర్యకాదు. ఇది మన సంఘాలలో, మరియు కుటుంబాలలో శిష్యత్వం దర్శనము, దానికి సరిఅయిన వ్యూహాలు లేకపోవటమే నేడు ఉన్న దయనీయస్థితి.

మనము నేటి శిష్యత్వంలో ఉన్న సమస్యలను మూడు ప్రధాన సమస్యలకు సంక్షిప్తపరచాము:

1. మన సంబంధాలలో దేవునికే మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలి అనేక్రమాన్నిగూర్చి సరైన అవగాహన **లేకపోవటము**
2. సాధారణంగా నిజమైన శిష్యత్వం అంటే ఏమిటో, దానిని గూర్చి సరిఅయిన అవగాహన **లేకపోవటము**
3. మన సంఘాలలోగాని  మరియు కుటుంబాలలోగాని మనపట్ల దేవుని వుద్దేశాలను గూర్చిన అవగాహన **లేకపోవటము**

**దేవుని ప్రాధాన్యతా క్రమమును గూర్చి సరిఅయిన అవగాహన లేకపోవటము**

సువార్త ప్రకటించడం ద్వారా మనుష్యులను వెదకి, రక్షించడానికి సార్వత్రిక సంఘములు మత్తయి 28:19-20 వచనభాగాన్ని ప్రభువైన యేసు యొక్క గొప్ప ఆజ్ఞగా హత్తుకొన్నాయి. అయితే క్రీస్తు శరీరంలో బహిరంగంగా చెప్పుకొనే అనేకమంది విశ్వాసులు మరియు వారి కుటుంబాల ఆత్మీయ స్థితిని చూస్తే, కొద్దిమంది క్రైస్తవులు మాత్రమే సరిగా శిష్యులుగా చేయబడ్డారనే విచారకరమైన వాస్తవాన్ని చూపిస్తుంది. దేవుడు వారికి ఇచ్చిన వాటిని సరైన ప్రాధాన్యత క్రమంలో కాపాడడంలోని అర్థం వారికి తెలియదు. అంటే, "నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనడం" తద్వారా వారు దేవునితోనూ, వారి జీవిత భాగస్వామితోనూ, పిల్లలతోనూ మరియు ఇతర వ్యక్తులతోనూ వారి జీవితాలలో విజయవంతంగా నిలిచియుంటారు.

ఈనాడు, అనేక మంది క్రైస్తవులు దేవుని శక్తిలో నడవడం లేదు ఎందుకంటే వారు ప్రతిదినం ప్రభువైన యేసులో నిలిచియుండడం యొక్క ప్రాముఖ్యత లేదా ఆవశ్యకత గురించి వారికి తెలియదు (యోహాను 15:7). దీని కారణంగా, క్రైస్తవ కుటుంబాలు ఈ నిర్లక్ష్యం యొక్క వ్యతిరేకమైన ఫలితాన్ని పొందుతున్నాయి. మనం విడాకుల శాతంలో దీనిని మనం చూస్తున్నాము, ఇది క్రైస్తవేతరులలో వేగంగా పెరుగుతున్న విడాకుల శాతాన్ని అందుకొంటుంది. మరియు మన పిల్లలలో కూడా మనం దీనిని చూస్తున్నాము. క్రైస్తవ కుటుంబాల నుండి ఎక్కువ మంది పిల్లలు మాదక ద్రవ్యాల వైపు మొగ్గు చూపుతున్నారు, మద్యానికి బానిసలౌతున్నారు, మరియు లైంగిక పాపంలోనూ మరియు అనారోగ్యకరమైన సంబంధాలలోను యథేచ్ఛగా పాల్గొంటున్నారు. తల్లిదండ్రులపట్ల మరియు అధికారులపట్ల తిరుగుబాటు మరియు అగౌరవం చూపించడం, యువత ప్రవర్తనలో, సంఘంలో కూడా, సాధారణమైనదిగా పరిగణించబడుతుంది. నిజానికి, అనేకమంది క్రైస్తవులు ఆత్మీయంగా బలహీనంగా ఉన్నారు, మన కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందిలో ఉన్నాయి.

ప్రారంభంలో, దేవుడు ఆదాము మరియు హవ్వను సృష్టించిన తరువాతనే, ఆయన కుటుంబాన్ని రూపొందించాడు. కుటుంబ విభాగం దేవునికి అత్యంత ప్రాముఖ్యం అని స్పష్టంగా తెలుస్తుంది, సంఘం యొక్క శిష్యత్వపు ప్రణాళిక విషయంలో ఇది ఒక ప్రాధాన్యతగా ఉండాలి. ఈనాడు సంఘములోని అనేక కుటుంబాలు విఫలమవుతున్నాయి. ఆరోగ్యకరమైన కుటుంబం నిర్మించబడడం మరియు ఆరోగ్యకరమైన కుటుంబం నిర్వహించబడడంలో సహాయం చేయడానికి దేవుడు వారికి ఇచ్చిన హెచ్చరికల విషయంలో క్రైస్తవులు కేవలం అజ్ఞానులుగానే ఉన్నారు. సంఘాలు ఉద్దేశపూర్వకంగా ఈ సమస్యలను విస్మరించనప్పటికీ, కుటుంబ పరిచర్య కోసం శిష్యత్వ నమూనా విషయంలో వారికి దర్శనం కొదువగా ఉంది. మరియు విజయం కోసం విశ్వాసులను సన్నద్ధం చేయడానికి బైబిలు వ్యూహాలను (పద్ధతులను) నిర్వచించలేదు. మనఉద్యోగం చేయడం, మన కోరికలునెరవేర్చుకొనటము లేక సంఘములో సేవ చేయడం కంటే మన కుటుంబాల పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యమైనదిగా దేవుడు పరిగణిస్తున్నాడు. అయినప్పటికీ అనేకమంది విశ్వాసులు ఈ విధంగా జీవించటములేదు. మరియు కుటుంబ జీవితానికి అవసరమైన వాక్యానుసారమైన సత్యాలను ఎన్నడూ అన్వయించలేదు. ఇక కుటుంబ విభాగంలో, భార్యాభర్తల సంబంధమునుగూర్చిన పరిచర్య ప్రాముఖ్యమైనది. మరియు ఈ కీలకమైన బాధ్యతలను సంపూర్తిగా నిర్వర్తించుటకు ఆయన మనకు అనుగ్రహించిన వాక్యాను సారమైన హెచ్చరికలను మనం తెలుసుకోవాలనీ, వాటిని అనుసరించాలనీ దేవుడు కోరుకుంటున్నాడు, ఇది కుటుంబంతోనే ప్రారంభమవుతుంది. ఇక్కడే అది ప్రారంభించబడాలి.

**నిజమైన శిష్యత్వం గురించి అవగాహన లేకపోవటము**

శిష్యత్వాన్ని నిర్వచించమని మీరు ఒక సాధారణ క్రైస్తవుడిని అడిగినట్లయితే, విశ్వాసం యొక్క పునాది సిద్ధాంతాలను నేర్చుకోడానికి నూతన విశ్వాసుల కోసం ఒక తరగతి తీసుకోవడం లాంటిది అని వారు చెప్పవచ్చు. వాస్తవానికి, ఇది చాలా ముఖ్యమైనదే, అయితే దాని కంటే చాలా ముఖ్యమైనది ఏమిటంటే శిష్యులుగా తయారు చెయ్యబడడం, అంటే యేసుప్రభువువలే అవునట్లుగా నేర్చుకోవడం. ఆయన మనకు అనుగ్రహించిన ప్రతీదానినీ, ఆయన కృపద్వార చెయ్యడానికి, హెచ్చరించిన ప్రతీదానినీ సరిగా కాపాడిసంరక్షించుకోవడమే శిష్యత్వం. ఒక నిర్దిష్ట పరిణత స్థితిలో విద్యార్థికి ఇతరులను శిష్యులనుగా సంసిద్ధులనుగా చెయ్యడం ప్రారంభించాలనే నిరీక్షణ ఉంటుంది.

మత్తయి 28:19 - 20 వచనభాగంలో ప్రభువైన యేసు సంఘం యొక్క ప్రధాన ఉద్దేశ్యాన్నీ, దానిప్రాధాన్యతనూ బయలుపరుస్తున్నాడు - అది “గొప్ప ఆజ్ఞ.” ఈ సత్యం వెలుగులో, మనం ఒక ముఖ్యమైన ప్రశ్నను మనము పరిశీలించాలి. శిష్యులను తయారు చెయ్యడం సంఘం యొక్క ప్రాథమిక ఉద్దేశ్యం మరియు ప్రాధాన్యత అయినట్లయితే, నేటి విశ్వాసులలో అనేకమంది 'శిష్యుడు అంటే ఎవరు?' మరియు 'శిష్యత్వం అంటే ఏమిటి' అనే విషయాలలో ఇంకా అజ్ఞానములో ఎందుకు ఉన్నారు? మరియు శిష్యత్వాన్నిగూర్చిన అవగాహన వారు కలిగి ఉన్నట్లయితే, మీరు ఐక్యంగా ఉండాలనే దైవపిలుపుకు వారు ఎందుకు జవాబు ఇవ్వడం లేదు?. తన తండ్రి యొక్క చిత్తానికి మన ప్రభువు సంపూర్ణ విధేయత చూపాడు. ప్రభువైన యేసు ఇచ్చిన “గొప్ప ఆజ్ఞను” గూర్చిన పనిలో మనం పాల్గొనాలి. అన్యజనులు క్రీస్తు లేకుండా నశించిపోతున్నారు, మనం వెళ్ళాలి, ఆయనను గురించి చెప్పాలి" అనే భావంలో ఈనాడు ఆయన పనిని మనం అర్థం చేసుకొంటున్నాము. ఇది పూర్తిగా వాస్తవం. అయితే తరువాత మత్తయి 28:19 మరియు 20 వచనాల గురించి చెప్పబడుతున్నదేమిటి? “బోధించడం” అంటే ఏమిటి? క్రీస్తు యొక్క విశ్వాసులు, ఆయనను సంపూర్ణముగా వెంబడించునట్లు నేర్పించటమే. మరొకరీతిలో చూస్తే ఆయన చిత్తానికి మనం సంపూర్ణ విధేయతను కనుపరచుచూ దేవునితో పనిని కలిసి చేయాలి, ఇందుకు గాను ఆయన వాక్యానికి మనము విద్యార్థులుగా మారాలి, విశ్వాసాన్ని అనుదినం పెంపొందించుకొంటూ ఉండాలి, మరియు దేవుని “ప్రాధాన్యతలు” మనలో వ్యక్తిగతంగానూ మరియు ఆయనతో మనకు గల సంబంధంలోనూ నెరవేర్చబడేలా మనలను మనం పరీక్షించుకోవడం ప్రతిరోజు జరగాలి. మన అవసరాలను తీర్చడానికి మరియు మన ప్రాధాన్యతలు ఆయన చిత్తానికి అనుగుణంగా ఉండునట్లుగా మనం దేవుణ్ణి విశ్వసిస్తున్నప్పుడు, ఇతరులను శిష్యులుగా తయారు చెయ్యడంలో ఆయన మనకు మార్గాన్ని తెరుస్తాడు. క్రీస్తు ప్రభువు ఇచ్చిన గొప్ప ఆజ్ఞ యొక్క కేంద్ర భావం ఇదే.

## సంఘాల పట్ల, మన కుటుంబాల పట్ల దేవుని వుద్దేశాలను గూర్చిన అవగాహన లేకపోవటము

మన సంఘాలలో శిష్యులను తయారుచేయుడమనేది మన స్వతంత్రనిర్ణయాలు కావు. సంఘాలు అన్నీ మరియు విశ్వాసులూ అందరూ శిష్యత్వపు బాధ్యతకు అప్పగించబడ్డారనే విషయము అర్థం చేసుకోవాలి, ఇది దేవుని నుండి కలిగిన నిజమైన పిలుపు. అయితే వారు ఆపనిని చెయ్యడంలేదు ఎందుకు? ఎందుకంటే వారు ఈ "శిష్యులనుగా చేయడం" ప్రక్రియ యొక్క నిజమైన ఉద్దేశం మరియు దాని స్వభావాన్ని అర్థం చేసుకోలేదు. మత్తయి 28:19,20 లలో వున్నదాని గురించి ప్రభువైన యేసు మనకు చెపుతున్నాడు. దానిని మనం నిశితంగా పరిశీలిద్దాం.

కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి, తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నాను.

ఈ లేఖనం మొదట గ్రీకులో వ్రాయబడింది, మరియు ఇది చాలా నిర్దిష్టంగా ఉంది. "శిష్యులనుగా చేయండి" అనేది క్రియా అనువాదం మరియు వచనంలోని మిగిలిన వాక్య భాగం ఈ చర్యను బలపరుస్తుంది. "వెళ్ళండి" "బాప్తీస్మమిచ్చుచూ" మరియు "బోధించడం" వంటి పదాలు అన్నీ శిష్యులను సిద్ధపరచడాన్ని సూచించే అసమాపక క్రియాపదాలు. అంతే కాకుండా ప్రభువైన యేసు ఆజ్ఞ యొక్క ప్రధానమైన ఆజ్ఞ, ఒక ఆవశ్యకమైన క్రియ, అంటే ఈ శిష్యులనుగా చేయడాన్ని సూచించే ఆదేశం లేదా ఆజ్ఞను ఇవ్వడం. "శిష్యులను తయారు చేస్తూ మరియు ఆపనినే కొనసాగించడం." కాబట్టి, కొనసాగే విధానంలో శిష్యత్వం గురించి ఉద్దేశపూర్వకంగా ఉండాలని దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు లేదా హెచ్చరిస్తున్నాడు. అన్ని సమయాలలో 'వెళ్ళడానికీ', 'బాప్తీస్మం ఇవ్వడానికీ,' మరియు 'బోధించడానికీ' ప్రతి సంఘములోని ప్రతి విశ్వాసికి ఈ ఆజ్ఞ ఇవ్వబడింది. అయితే ఈ రోజు ఇది సాధారణమైనది కాదు.

సాధారణంగా ఇప్పుడు మనం చూస్తున్నది, ఇతరులతో రక్షణ సువార్తను పంచుకోవడాన్ని సూచిస్తూ ప్రధానంగా ఈ లేఖనం బోధించబడుతుంది, అంతేకాకుండా పరిచర్య క్షేత్రాన్ని క్రైస్తవ సేవా ప్రాంతంగా పరిగణించడంలో ప్రజలను ప్రోత్సహించడానికి ఇది బోధించబడుతుంది. పాపం చేసేవారికి శుభవార్తను పంచుకోడానికి విశ్వాసులు సర్వ దేశాలకుఉద్దేశపూర్వకంగా "వెళ్తూ" ఉండగా సంఘాలు మరియు పరిచర్య సంస్థలు వారికి ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయి, ఇది మంచిది! అయితే ఈ వచనంలో సమానంగా ప్రాముఖ్యమైన మరొక సత్యం వెల్లడి చేయబడింది - ఈ రోజు విశ్వాసులు మరియు సంఘ ముల మధ్య కొంతవరకు తప్పి పోయినది వాస్తవం ఇది. ప్రస్తుతం మన స్వంత సంఘాలలోనూ, కుటుంబాలలోనూ ఈ ఉద్దేశాలనెరవేర్పుకై మనస్సులో సంఘర్షణ పడుతున్న వ్యక్తులు ఉన్నారు. ప్రభువైన యేసుఇచ్చిన ప్రధాన ఆజ్ఞలో సుదూర దేశాలలో ఉన్న వారు మాత్రమే కాదు మన స్థానిక సంఘ ప్రభావ పరిధిలో ఉన్నవారు కూడా ఉన్నారు.

ఈ సమస్యలు లోతైనవి మరియు భారమైనవిగా ఉన్నాయి. ఆ కారణంగా ఎఫ్.డి.యమ్ పరిచర్యలు ఈ సమస్యలను పరిష్కరించడం మీద దృష్టిని నిలిపే ఒక శిష్యత్వపు ప్రక్రియను రూపొందించింది. మన సంఘాలలోనూ మరియు కుటుంబాలలోనూ మీరు ఈ గొప్ప ఆజ్ఞను సఫలతలోనికి తీసుకురావడం గురించి మేము మీకు నేర్పిస్తాము.

ఈ సమస్యలు లోతైనవి మరియు భారమైనవిగా ఉన్నాయి. ఆ కారణంగా ఎఫ్.డి.యమ్ పరిచర్యలు ఈ సమస్యలను పరిష్కరించడం మీద దృష్టిని నిలిపే ఒక శిష్యత్వపు ప్రక్రియను రూపొందించింది. మన సంఘాలలోనూ మరియు కుటుంబాలలోనూ మీరు ఈ గొప్ప ఆజ్ఞను సఫలతలోనికి తీసుకురావడం గురించి మేము మీకు నేర్పిస్తాము.

# సంబంధాల ప్రాధాన్యతలను సరిచేయటము

ఈ విధంగా విశ్వాసులను శిష్యులనుగా తయారుచెయ్యడం అనేపని మన ఆత్మీయఎదుగుదలకు సూచన, ఇది అత్యవసర పరిచర్య అని మనం విశ్వసిస్తున్నాము. దేవుడు తన బిడ్డల విషయంలో ఈఎదుగుదలను చూడాలని కోరుకుంటున్నాడు. కాబట్టి దేవుడు మమ్ములను నడిపించిన రీతిగా మేము ఇటువంటి సాధనాలను సిద్దపరచాము. విశ్వాసం యొక్క ప్రాథమిక సత్యాలను వివరించే వాక్యానుసారమైన శిష్యత్వపు చేతి పుస్తకం మీ సంఘంలో లేనట్లయితే, ఈ దైవఉద్దేశం కోసం "క్రైస్తవ పునాది సత్యాలు" అనేశీర్షికలోని ప్రారంభ చేతి పుస్తకాన్ని మీ కోసం మా వెబ్ సైట్ లలో (www.discipleshipworkbooks.com లేదా www.FDM.world) ఉచితంగా అందుబాటులో ఉంచాము. ఇది మీ శిష్యుల కోసం ఒక బలమైన పునాది. ఇది మూడు విధాలుగా ఉంది:

భాగం 1: సంబంధాల ప్రాధాన్యతలను సరిచేసుకొనడము

భాగం 2: నిజమైన శిష్యత్వాన్ని అర్థం చేసుకోవడం

భాగం 3: ఉద్దేశపూర్వక సంబంధం ద్వారా క్రీస్తు యొక్క మాదిరిని అంగీకరించడం:

ప్రతీ నాయకుడిని శిష్యునిగా చెయ్యడం

ప్రతీ విశ్వాసిని శిష్యునిగా చెయ్యడం

**ప్రాధాన్యతలను సరి చేసుకొనడము**

విశ్వాసులు ఒకరికొకరు సంబంధంలో ఉండడం మరియు ఒకరికొకరు జవాబుదారులుగా ఉండేలా చెయ్యడం నిజమైన శిష్యత్వం యొక్క ప్రాథమిక ఉద్దేశాలలో ఒకటి. ఇది లేఖనాల బోధనకు అనుగుణంగా ఉంటుంది. మనం వాక్యాన్ని వినాలని మాత్రమే దేవుడు కోరుకోవడం లేదు. అయితే మనం లేఖనాలను పరిశోధించాలని ఆయన మనలను ఆదేశిస్తున్నాడు, తద్వారా మనం ఇతరుల విశ్వాస ప్రయాణంలో సహాయం చేయడానికి సిద్ధంగా ఉండగలుగుతాము. మనం మన పాపాలను ఒకరితోఒకరు ఒప్పుకోవాలనీ, ఒకరి కోసం ఒకరు ప్రార్థించాలనీ మరియు క్రైస్తవులముగా, క్రీస్తు అనుచరులముగా ఈ జీవితంలో ఒకరికొకరు సహకరించుకోవాలని దేవుడు కూడా మనకు చెపుతున్నాడు. దీనిని సరిగా చెయ్యడానికి సహవాసము చేయడం లేదా తిరిగి కలిసి సమకూడడం ద్వారా వ్యక్తిగత సంబంధాలు వృద్ధి చెయ్యడం అత్యవసరం. అయితే, సంబంధాన్ని కొనసాగించడానికి సరైన మార్గము ఉంది. మన జీవితంలోని మనుష్యులందరూ ఒకే ప్రాధాన్యతనూ లేదా భారాన్ని కలిగి ఉండరు. మనం మన ప్రాధాన్యత సంబంధాలను దేవుని చిత్తానికి అనుగుణంగా నిర్ణయాలు చేయాలి. దేవునితో మొదలుకొని ఇతరులకు పైగా ఎవరికి ప్రాధాన్యత ఇవ్వాలో బైబిలు స్పష్టంగా చెపుతుంది.

అనేకమంది మనుష్యులు కళాశాలకు హాజరు కావడం, చదువుకోవడం మరియు జీవనోపాధి కోసం మార్గదర్శకత్వాన్ని పొందడం కోసం అనేక సంవత్సరాల కాలం గడుపుతారు. వారు ఉద్యోగములో పదోన్నతులు మరియు మరింత సవాలుతో కూడిన ఉద్యోగాలను కోరుకోవడం కోసం వృద్ధి చెందే మార్గాలను వెదకుతారు. క్రీడలు, అభిరుచులను పెంపొందించుకోడానికి మనం కసరత్తు చేస్తుంటాము, మన భౌతిక ఆరోగ్యాన్ని భద్రపరచుకోవడానికి తగిన సమాచారాన్నికూడా చదువుతూ ఉంటాము. అయితే మనలను సృష్టించిన దేవుని గురించి తెలుసుకోవడం కోసం మనం ఎంత సమయాన్ని, ఎంత సమయాన్ని వెచ్చించాము?, ఎన్నిప్రయత్నాలు చేశాము? ఈ విశ్వమంతటిలో భూగ్రహం మీద జీవితం యొక్క ప్రతి అంశం మీద సార్వభౌమాధికారాన్ని కలిగిన దేవుడు మన క్రీస్తు. ఆయనకు శిష్యులుగా, మన సంబంధాల యొక్క సరైన ప్రాధాన్యత క్రమాన్ని మనం అర్థం చేసుకోవాలి. మరియు మనం ఆ విషయాలను నీతిమార్గములో సంరక్షించడము నేర్చుకోవాలి. "సంరక్షించడం" అంటే దాని అవసరాలు, ఉద్దేశం మరియు ప్రాధాన్యత ప్రకారం దేనినైనా లేదా ఎవరినైనా శ్రద్ధగా చూసుకోవడం లేదా నిర్వహించడం. అనుదినమూ దేవుని వాక్యమును నేర్చుకొనే విద్యార్థిగావుంటూ, దేవుడు మనకు ఇచ్చిన బాధ్యతలను అన్నిటినీ సరిగా పూర్తిగా సంరక్షించటము నేర్చుకోవాల్సి ఉంటుంది. కాబట్టి విశ్వాసులను శ్రద్ధగా చూసుకొనేలా దేవుడు వారికి అనుగ్రహించిన ప్రాముఖ్యమైన వ్యక్తులు ఎవరు? మన సంబంధాలకు సరైన ప్రాధాన్యత క్రమం ఏమిటి? మనం ఇప్పుడు దీనిని పరిశీలిద్దాము.

**మన మొదటి ప్రాధాన్యత దేవునితో మనకున్నసంబంధం:** అనుదినం ఆయనతో సహవాసం కలిగియుండడం, ఆయనతో అంటుకట్టబడి యుండడం, ఆయనకు సమయాన్ని ప్రత్యేకించడం ద్వారా మనం ఈ సంబంధాన్ని బలపరుస్తాము. ప్రభువైన యేసు మరణించిన తరువాత, దేవాలయపు తెర పైనుండి క్రిందికి చిరిగిపోయింది, దేవునికీ మరియు మానవునికీ మధ్య ఉన్న ఎడబాటు సమాధానపరచబడడానికి ఇది ఒక గుర్తుగా ఉంది. ఒక వ్యక్తి దేవుని వద్దకు నేరుగా ప్రవేశాన్నీ, మరియు ఆయనతో సహవాసాన్నీ కలిగియుండగలడు. అయితే క్రీస్తు మరణం ద్వారా పొందిన క్షమాపణ ద్వారా మాత్రమే (మత్తయి 27:50-51) ఇది సంభవిస్తుంది. ఒక చిన్న బిడ్డ అతడు లేదా ఆమె తన తండ్రిని సమీపించిన విధముగా మనం దేవుణ్ణి సమీపించగలమని దీని అర్థం.

యోహాను 17లో, తాను తన తండ్రితో కలిగియున్న సన్నిహిత సంబంధాన్ని తన శిష్యులు కూడా కలిగి ఉండాలని ప్రభువైన యేసు ప్రార్థించాడు. ఆయన పిల్లలుగా మనం ఆయనను “నాన్న” అని సంబోధించ వచ్చు మరియు ప్రోత్సాహం, సహవాసం మరియు ప్రేమ కోసం తండ్రి ఒడిలోకి ప్రాకి వెళ్ళే చిన్నబిడ్డగా మనం ఆయన వద్దకు రాగలమని ఈ పదజాలం మనకు సూచిస్తుంది. నేర్చుకోవడం ద్వారా క్రైస్తవులు దీనిని చేయవచ్చు:

- దేవునితో ఉండటానికి ప్రతి దినమూ సమయాన్ని కేటాయించడం యొక్క ప్రాముఖ్యత.
- దేవునితో మాట్లాడానికీ, కృతజ్ఞతలు చెప్పడానికీ, స్తుతించడానికీ, మరియు సహాయం కోసం అడగండి
- ఆయన ఉపదేశాన్ని, సహవాసాన్ని స్వీకరించే ఉద్దేశ్యంతో ఆయన వాక్యాన్ని చదవండి.
- చదువబడిన వాటిని ధ్యానించడం మరియు మన మనస్సులలో బోధించబడుతున్న తలంపులను స్థిరపరచడానికి దినచర్య పుస్తంలో వాటిని నమోదు చేసు కొనండి.

యోహాను 15:7 వచనం మనకు ఈ విధంగా చెపుతుంది, “నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచి యుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును.” విజయవంతమైన క్రైస్తవ జీవితానికి దేవునిలో నిలిచి ఉండడం అనేది అత్యంత ప్రాముఖ్యమైన అంశం. "నిరంతరం నిలిచియుండడం సన్నిహిత ఆధారపడదగిన సంబంధాన్ని కలిగి ఉండటం” దీని అర్థం. “క్రైస్తవులు ఈపనిని చేసినప్పుడు, వారు బహుగా ఫలాలను ఫలిస్తారు అని దేవుడు వాగ్దానం చేశాడు! తీగ మీద పండు సహజంగా కనిపించిన విధముగా వారు ఆత్మీయంగా ఎదుగుతారు. యోహాను 15:5 ఇలా చెపుతుంది, “ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచి యుండునో నేను ఎవనియందు నిలిచి యుండునో వాడు బహుగా ఫలించును, నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు." ప్రభువైన యేసే నిజమైన ద్రాక్షావల్లి, మరియు మనము తీగెలము. చెట్టు నుండి తీగ వేరుగా ఉండి దానంతట అది పెరుగుతుందా? ఫలము ఫలిస్తుందా? "నాకు వేరుగా ఉండి మీరేమియూ చేయలేరు' అని లేఖనం చెపుతుంది. ఆయన లేకుండా మనం ఆత్మీయంగా ఏ విధంగా ఎదగగలం? మనం మన స్వంతంగా దేనినీ కలిగించలేము. మనం పూర్తిగా దేవుని పరిశుద్ధాత్మ మీదనూ, ఆయన వాక్యం మరియు ఆయన శక్తి మీదనూ ఆధారపడి ఉన్నాము. దేవుడు మనకు అనుగ్రహించిన బాధ్యతలను మనం సంరక్షించడానికి మనం నేర్చుకోవాలి, క్రీస్తులో నిలిచియుండాలి.

**వివాహం చేయుకొన్న యెడల, దేవుని తరువాత అన్ని సంబంధాల కంటే మన జీవిత భాగస్వామికి రెండవ ప్రాధాన్యత ఉంటుంది:**. వివాహం అనేది దేవునికి ఒక ప్రాధాన్యత అని లేఖనాలలో చాలా స్పష్టంగా ఉంది, అయితే ఇప్పుడు క్రైస్తవ జంటలు దేవుని వాక్యం ప్రకారం ఒకరికొకరు సంరక్షణ కలిగియుండడం విషయంలో అజ్ఞానంగా ఉన్నారు. సంఘంలో విడాకుల శాతం ఈ వాస్తవానికి ఒక సాక్ష్యంగా ఉంది. భార్యాభర్తలు విజయవంతమైన వివాహ జీవితాన్ని కలిగి ఉండాలని కోరుకొన్న యెడల వారు ఒకరితో ఒకరు ఏ విధంగా సంబంధపరచకోవడం గురించి ఎఫెసీయులు 5 అధ్యాయం నిర్దిష్టంగా మాట్లాడుతుంది.

> “స్త్రీలారా, ప్రభువునకు వలె మీ సొంత పురుషులకు లోబడి యుండుడి. క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్న లాగున పురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడైయున్నాడు. సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా

భార్యలుకూడ ప్రతి విషయములోను తమ పురుషులకు లోబడవలెను (ఎఫెసీ 5:22-24). పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించాడు'' (ఎఫెసీ 5:25)

**దేవుడు మరియు జీవిత భాగస్వామి తరువాత ప్రాధాన్యత గల సంబంధాలు - పిల్లలు.** మన కుటుంబాలను సంరక్షించుకోవడం దేవునికి చాలా ప్రాముఖ్యం. ఎందుకంటే ఆరోగ్యకరమైన కుటుంబ విభాగం సమాజానికి పునాది అని దేవునికి తెలుసు. అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలతో ఉన్న సంబంధాలను వారి జీవిత భాగస్వామి కంటే ఎక్కువగా కలిగియుంటారు. ఇది తప్పు ప్రాధాన్యత క్రమం. బలమైన వివాహం లేకుండా, కుటుంబం గందరగోళంలో ఉంటుంది. ఒక ఇంటికి అధిపతిగా, ప్రభువు మార్గాలలో పిల్లలను ప్రభువు యొక్క శిక్షణలో పెంచమని దేవుడు తండ్రులను ఆజ్ఞాపించాడు. (ఎఫెసీయులకు 6:4). నేను అనేక సంవత్సరాలుగా అనేకమంది పురుషుల గుంపులతో మాట్లాడాను. మన కుటుంబాలకు సంరక్షించడం విషయంలో దేవుని చిత్తాన్ని గూర్చిన బోధ నుండి మనం ఎంత దూరంలో ఉన్నామో తెలుసుకోడానికి నేను సాధారణంగా ఈ క్రింది ప్రశ్నలను అడుగుతూ ఉంటాను:

- ఎంతమంది పురుషులు పదేళ్లకు పైగా ఒక ఉద్యోగం కలిగి ఉన్నారు? ఆ ఉద్యోగం చేయడానికి ఎంతమంది తర్ఫీదు పాఠశాలకు వెళ్లారు లేదా శిక్షణ పొందారు? (దానికి ప్రతిస్పందనగా చాలా మంది పైకెత్తుతారు.)
- మీ పని చేయడానికి మరొక క్రొత్త వ్యక్తికి శిక్షణ ఇవ్వడానికి మీలో ఎంతమంది ధైర్యంగా ఉన్నారు? (మళ్ళీ, అనేకమంది చేయి పైకెత్తుతారు.)
- పెళ్ళయి పదేళ్లకు పైగా ఉన్నవారు ఎంతమంది ఉన్నారు? (సాధారణంగా, 75 శాతం కంటే ఎక్కువమంది చేతులెత్తుతారు.)
- దేవుని వాక్యం ప్రకారం భర్తగా లేదా తల్లిదండ్రులుగా ఏ విధంగా ఉండాలో మరొక వ్యక్తికి బోధించేంత ధైర్యం ఎంతమందికి ఉంది? (చాలాసేపటి వరకు ఒక్క చేయి కూడా పైకి లేవదు.)

సారాంశంలో, నేను మరొక ప్రశ్న అడుగుతాను. "ప్రభువు మీ ఉద్యోగ నైపుణ్యాల గురించి శ్రద్ధ కలిగియున్నాడా లేదా ఆయన కుమార్తెలలో ఒకరిగా ఉన్న నీ భార్య పట్ల మీరు ఎంత సంరక్షణ చూపిస్తున్నారనే దాని గురించి శ్రద్ధ వహిస్తున్నాడు అని మీరు తలస్తున్నారు?" దేవుడు మనకు అనుగ్రహించిన బాధ్యతల విషయంలో మనం ఎంత చక్కటి సంరక్షణ కలిగియున్నామనే దాని విషయంలో ఒక రోజు మనమందరం లెక్క అప్పచెప్పవలసి ఉంది. మీ నాయకులు మరియు సంఘములోని వ్యక్తులు వారి సంబంధాల యొక్క సరైన ప్రాధాన్యతా క్రమాన్ని అర్థం చేసుకోవడంలో సహాయం చేయడం శిష్యత్వానికి మొదటి మెట్టు. ఎందుకు? ఎందుకంటే సంబంధ ప్రాధాన్యతా క్రమం యొక్క దృఢమైన బోధ లేకుండా, ప్రాముఖ్యమైనవి అని దేవుడు చెప్పిన వాటిమీద కంటే ప్రాముఖ్యం కాని వాటి మీద ప్రజలు తమకున్న శక్తినంతటినీ, సమయాన్ని వెచ్చిస్తారు. మనము ఈ భాగాన్ని సరిగ్గా అర్థం చేసుకొన్నట్లయితే, మన జీవితంలోని ఇతర భాగాలన్నీ క్రమంలో ఉంటాయి. మనలో అనేక మందికి, ఇది చాలా కష్టమైన విషయం. అయితే ఈ వచనంతో నేను మిమ్మల్ని ప్రోత్సహిస్తాను:

> "ఇదివరకే నేను గెలిచితిననియైనను, ఇదివరకే సంపూర్ణ సిద్ధి పొందితిననియైనను నేను అనుకొనుటలేదు గాని, నేను దేని నిమిత్తము క్రీస్తు యేసు చేత పట్టబడితినో దానిని పట్టుకొనవలెనని పరుగెత్తుచున్నాను'' (ఫిలిప్పీ **3:12**)

ఈ జ్ఞాపిక ఎవరినీ నాశనం చేయడానికి కాదు, ఎందుకంటే మనలో ఎవరూ ఎప్పుడూ పరిపూర్ణంగా ఉండలేరు. అయితే పౌలు ఈ పై వచనంలో, ''పరుగెత్తుచున్నాను'' అని చెపుతున్నాడు, అంటే దేవుని చిత్తాన్ని హృదయంలోనికి తీసుకొని భవిష్యత్తులో అభివృద్ధి చెందడానికి మనకి మనం అన్వయించుకోవాలి. దేవుడు తన వాక్యం ప్రకారం చేయడంలో దేవుడు మనకు చెపుతున్నదానిని చెయ్యడానికి మరియు దానిని నేర్చుకోడానికి మనం కొనసాగాలి. శిష్యుడు తన యజమాని వలే మరింతగా మార్పు చెందాలనే కోరికతో యజమానికి సమర్పించుకొన్న అనుచరుడు. క్రీస్తు వలే మార్పు చెందడం క్రైస్తవులకున్న లక్ష్యం.

# నిజమైన శిష్యత్వాన్ని అర్థం చేసుకోవడం

శిష్యుల ప్రణాళిక యొక్క రెండవ భాగం బోధిస్తున్న అంశం ఇదే మత్తయి 28:19-20 యొక్క గొప్ప ఆజ్ఞ ఆదేశాన్ని నిజంగా నెరవేర్చడానికి, మొదటిగా శిష్యత్వం అంటే ఏమిటో సంఘములోని నాయకులు మరియు విశ్వాసులకు అవగాహన కల్పించాలి, ఇదే అత్యంత ప్రాముఖ్యమైన అంశం. ప్రభువిచ్చిన గొప్ప ఆజ్ఞను నెరవెర్చుటకై, మొట్టమొదట స్వంత ప్రజలకు సువార్త సందేశాన్ని తీసుకువెళ్ళడంలో మన సంఘాలు చాలా బలహీనంగా ఉన్నాయి. దేవుని వాక్యాన్ని తెలుసుకోవడానికి, విధేయత చూపడానికి బోధ, మరియు హెచ్చరికలతో పాటు వాక్యజ్ఞానాభివృద్ధి అవసరం. ఒక వ్యక్తి మొదట తన జీవితాన్ని క్రీస్తుకు సమర్పించుకొన్న తరువాత మాత్రమే శిష్యుడు కాగలడని గమనించాలి. మత్తయి 28:19 - 20 పరిశుద్దులను సంసిద్ధం చేయటమే మన లక్ష్యం పాఠకులు - పరిశుద్దులు. శిష్యుడు అనే పదానికి ఈ క్రింది నిర్వచనాన్ని పరిశీలన చేద్దాం

> *శిష్యుడు:* (ఇది నామవాచకం, గ్రీకులో) "మాథేటేస్" అంటే విద్యార్థి, అభ్యాసకుడు లేదా శిష్యుడు, అయితే కొత్త నిబంధనలో దీనికి మించిన అర్థాన్ని మనం చూడగలం. దీని అర్థం 'ఒక అనుచరుడు,' అతడు తనకు ఇవ్వబడిన హెచ్చరికలను అంగీకరించి, దానినే తన ప్రవర్తనా నియమంగా మార్చుకుంటాడు. గ్రీకు ప్రామాణిక గ్రంథము "మాథేటేస్" అంటే "శిక్షణలో వున్నవాడు" అనే అర్థాన్నిస్తుంది. అనగా, అతడు తనఉపాధ్యాయుడి నుండి వాస్తవాలను నేర్చుకోవడం మాత్రమే కాకుండా గురువు వైఖరిని, అతని తత్వాన్ని కూడా నేర్చుకుంటాడు. ఈ విధంగా, "మాథేటేస్" అంటే మనం పిలుస్తున్న "నేర్చుకుంటున్నవిద్యార్థి" అని కూడా అర్థాన్ని ఇస్తుంది. అతడు కేవలం ఉపన్యాసాలు సందేశాలు వింటూ తరగతిలో కూర్చోవడం మాత్రమే కాకుండా, నిజజీవిత వాస్తవాలను నేర్చుకునేందుకు క్రమంగా ఉపాధ్యాయుడి స్వభావాన్ని పొందుటకు అనుసరించే వ్యక్తిగా ఉంటాడు.

సంక్షిప్తంగా చెప్పాలంటే, శిష్యుడు అనగా ఒక అభ్యాసకుడు, శిక్షణ పొందుతున్నవాడు, అతని లక్ష్యం ఉపాధ్యాయుని స్వభావాన్ని నిత్యము అనుకరించేవాడు. కాబట్టి ప్రభువైన క్రీస్తు శిష్యులు అనగా, తమ వైఖరులను, గుణ లక్షణాలను, తత్వాలను, దృక్పథాలను మార్చుకుంటూ, క్రియలలో మరింతగా క్రీస్తు వలే మార్పు చెందడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తులు. "శిష్యుడు" అనే పదం కొత్త నిబంధనలో 269 సార్లు ప్రస్తావించబడింది, ఇది క్రైస్తవ శిష్యుడిని నాలుగు విభిన్న విధానాలలో వివరిస్తుంది.

### 1. శిష్యుడు అనగా యేసు క్రీస్తును ప్రభువుగా మరియు రక్షకునిగా అంగీకరించిన వ్యక్తి.

అయితే తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను (యోహాను 1:12).

లేఖనాల ప్రకారం, శిష్యుడు అంటే ప్రభువైన యేసును విశ్వసించేవాడు, మరియు సమర్పణ గల అనుచరుడు. కాబోయే శిష్యులు మొదట తాము దేవుని తీర్పు కింద ఉన్న పాపులు అని గుర్తించాలి. (రోమా 3:23, 6:23). వారు తమ పాపాన్ని దేవుని యెదుట ఒప్పుకోవాలి (1 యోహాను 1:9). వారు పశ్చాత్తాపపడాలి లేదా వారి పాపం నుండి దూరంగా తిరగాలి (మత్తయి 3:2,8; 4:17; అపొ.కా. 2:38), మరియు సిలువ మీద ప్రభుయేసు మరణమే వారి పాపానికి పరిహారం అని వారు విశ్వసిస్తారు. బైబిలు వివరించిన విధంగా ప్రభువైన యేసు వారి పాపాల కోసం సిలువ వేయబడ్డాడు, సమాధి చెయ్యబడ్డాడు, మృతులలో నుండి సజీవుడిగా తిరిగి లేచాడని ఒక వ్యక్తి నిజంగా విశ్వసించినప్పుడు, వారికి దేవునితో సంబంధం పునరుద్ధరించబడుతుంది, మరియు ఆయన సన్నిధిలో శాశ్వత జీవము వారికి అనుగ్రహించబడుతుంది. (రోమా 10:9-10; 2 కొరింథీ 5:21; 1 యోహాను 2:1-2). రక్షణ పొందిన ఆ క్షణంలో, పరిశుద్ధాత్మ దేవుడు ఒక వ్యక్తిలోనికి ప్రవేశిస్తాడు మరియు బైబిలు దీనిని క్రీస్తు మనస్సును అంతరంగంలో కలిగి యుండడం అని వివరిస్తుంది (అపొ.కా. 2:38). దేవుని ప్రణాళిక ప్రకారం రక్షణ లేకుండా ఏ వ్యక్తి నిజమైన

శిష్యుడుగానూ మరియు దేవుని బిడ్డగానూ కాలేడు. మరియు బోధించడానికి లేదా శిష్యునిగా చేయడానికి ముందు ఇది చాలా అత్యవసరం, ఎందుకంటే "సహజమైనవ్యక్తి" లేదా రక్షించబడని వ్యక్తి దేవుని విషయాలను అర్థం చేసుకోలేడని బైబిలు చెపుతుంది (1 కొరింథీ 1:14,18).

**2. శిష్యుడు వాక్యమును నేర్చుకొనే ఒక విద్యార్థి.**

- దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించు వానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచు కొనుటకు జాగ్రత్తపడుము (2 తిమోతి 2:15).
- కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతో మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులై యుండి సత్యమును గ్రహించెదరు (యోహాను 8:31)
- మరొక మాటల చెప్పాలంటే, ఒక శిష్యుడు జీవితంలోని ప్రతి అంశం కోసం దేవుని చిత్తాన్ని నేర్చుకోడానికి లేదా తెలుసుకోవడానికి అవసరమైన సమయాన్ని వెచ్చిస్తాడు. ప్రతి విశ్వాసి నేర్చుకోంటూ చేయవలసిన దేవుని పనులు. :
    1. యేసు ఎవరు? ఆయన నాకొరకు ఏమి చేశాడు అనే సత్యాన్ని, తెలియని అనేకులకు తెలియజేస్తుండాలి.
    2. ప్రతీ దినము యేసు క్రీస్తులో ఏ విధంగా నిలిచియుండి ఆయనకు సాక్షిగా కొనసాగాలి
    3. మన క్రైస్తవ విశ్వాసం యొక్క పునాది సూత్రాలు నేర్చుకుంటూ, ఇతరులకు బోధిస్తుండాలి
    4. దేవుని పిల్లలముగా ఆయన మనకు అనుగ్రహించిన వాగ్దానాలను నమ్మి, ఆప్రకారము జీవిస్తుండాలి
    5. జీవితమంత నీతిగా నడుచుకొంటూ, తనకుటుంబాన్ని, సంఘాన్నినీతిమార్గములో నడిపించాలి
- లేఖనాలను అధ్యయనం చేయడం ద్వారా మాత్రమే మనం ఈ విషయాలను నేర్చుకొనగలము.

**3. శిష్యుడు: తాను వాక్యమునుండి నేర్చుకుంటూ, విధేయతను కనుపరుస్తూ, వాటిని జీవితానికి అన్వయించుకొంటూ దేవుని ఉద్దేశాలను, ఆయన ఆజ్ఞలను స్వీకరించేవాడు.**

- అయితే మీరు వినువారు మాత్రమై యుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్య ప్రకారము ప్రవర్తించు వారునై యుండుడి (యాకోబు 1:22).
- నా యందు మీరును మీ యందు నా మాటలును నిలిచి యుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును. మీరు బహుగా ఫలించుట వలన నా తండ్రి మహిమ పరచబడును. ఇందు వలన మీరు నా శిష్యులగుదురు (యోహాను 15:7-8).

నేడు ఎంతమంది క్రైస్తవులు దేవుని వాక్యాన్ని సూచనల జాబితాగా పరిగణిస్తున్నారు?

దేవునికి మహిమ తీసుకురావడమే తమ ఉద్దేశమని ఎంతమంది అర్థం చేసుకున్నారు?

ఎంతమంది విశ్వాసులు దేవునికి అవిధేయత చూపిస్తూ ఆయన ఉచితమైన కృపను దుర్వినియోగపరుస్తున్నారు?

మనం మన పాపం గురించి దుఃఖిస్తున్నామా?, పశ్చాత్తాపంతో విధేయతతో లోబడుచున్నామా?

మన అజ్ఞానం మరియు పాపభరితమైన "తప్పుల" విషయంలో మనల్ని మనం క్షమించుకుంటున్నామా?

నేడు, అమెరికా దేశంలో, 40 శాతం మంది పైగా క్రైస్తవులు తమకున్న మనోవ్యాకులత నుండి తప్పించుకోడానికి మందుల చీటీల మీద ఆధారపడి ఉన్నారని గణాంకాలు సూచిస్తున్నాయి. ఇరవై సంవత్సరాలకు పైగా ఆలోచనలు చెప్పి నడిపించు పరిచర్య అనుభవములో, వ్యాకులతను అనుభవిస్తున్న వారిలో ఎక్కువమంది దేవుడు తన వాక్యములో తెలియపరచిన దాని విషయంలో

అజ్ఞానులుగా ఉన్నారు లేదా దాని ప్రకారం చెయ్యడానికి ఇష్టత చూపనివారిగా ఉన్నారు అని నేను కనుగొన్నాను. అవిధేయతతో జీవించడంలో దానికి ప్రతిఫలము ఉంటుంది. వ్యాకులత నివారణ చికిత్స మీద ఉన్న మనుష్యులందరూ దేవుని చిత్తానికి వెలుపల ఉన్నారని నేను సూచించడం లేదు, అయితే అసంతృప్తి, కోపం, ఆగ్రహం, భయం మొదలైన దీర్ఘకాలిక వైఖరులు నిరాశకు దారి తీస్తాయి.

జీవితం కొన్నిసార్లు విపరీతమైన ఒత్తిడిని తీసుకొని రావచ్చును. అయితే దేవునికి స్తోత్రము ఆయన వద్ద జవాబు ఉంది. గలతీయులకు 5:22 ఆత్మలో నడవడం ఫలితంగా ప్రేమ, సంతోషం మరియు సమాధానంతో కూడిన జీవితం కలుగుతుందని చెపుతుంది. ఇది ఒక్కసారిగా సంభవించదు. అయితే ఒక వ్యక్తి దేవుని చిత్తానికి విధేయత చూపడానికి ప్రయత్నిస్తున్నప్పుడు అది వృద్ధి కలుగుతుంది. కాబట్టి అజ్ఞానం లేదా తిరుగుబాటు కారణంగా ఒక క్రైస్తవుడు దేవుని చిత్తానుసారంగా నడుచుకొనప్పుడు ఏమి జరుగుతుంది? దేవునికి విరుద్ధంగా - ప్రేమ, సంతోషం మరియు సమాధానం అనేవి కలవరం, సందేహం, ఆందోళన మరియు చివరికి నిరాశల చేత భర్తీ చేయబడినప్పుడు ఏమి జరుగుతుంది? మనం అనుభవించే శ్రమ మనల్ని మనం పరీక్షించుకోడానికి, మనం దారితప్పిన చోట దేవుని చిత్తాన్ని, ఆయన క్షమాపణనూ వెదకుచూ, ఆయన చిత్తాన్ని చేయడం ప్రారంభించేందుకు మనలను ప్రేరేపిస్తుందని ఆశిస్తున్నాము.

జీవితంలో కొంత మొత్తంలో శ్రమలూ మరియు కష్టాలూ సాధారణమైనవిగా ఉంటాయి, ఎదురు చూడదగినవిగా ఉంటాయి, మరియు మన పాపం, అజ్ఞానం లేదా దేవుని విషయంలో మనం స్వేచ్ఛగా ఉండడం నుండి మనలను మరల్చడానికి కూడా అవి మంచివే. మనం పాపం విషయంలో శ్రమపడడానికీ మనలను అనుమతిస్తాడు మరియు పరిస్థితులతో కూడా మనలను శిక్షణలో ఉంచుతాడు, ఎందుకంటే ఆయన మంచి దేవుడు, మనలో ప్రతి ఒక్కరిలో ప్రారంభించిన దేవుని కార్యాన్ని సంపూర్తి చేస్తాననే దేవుని వాగ్దానంలో నమ్మకమైనవానిగా ఉండే ప్రేమగల తండ్రి. మరియు మీరు కుమారులుగా మీతో మాట్లాడే ఉపదేశాన్ని మరచిపోయారు:

- “నా కుమారుడా, ప్రభువు చేయు శిక్షను తృణీకరించకుము, దేవుడు నిన్ను గద్దించినప్పుడు విసుకకుము, ప్రభువు తాను ప్రేమించు వానిని శిక్షించి తాను స్వీకరించు ప్రతి కుమారుని దండించును అని కుమారులతో సంభాషించినట్లు మీతో సంభాషించు ఆయన హెచ్చరికను మరచితిరి” (హెబ్రీ 12:5-6).
- మీలో ఈ సత్క్రియనారంభించినవాడు యేసు క్రీస్తు దినము వరకు దానిని కొనసాగించునని రూఢిగా నమ్ముచున్నాను (ఫిలిప్పీ 1:6).

ఒక శిష్యుడు బైబిలు వాక్యమును దేవుని నుండి నేరుగా విధేయత చూపించదగిన హెచ్చరికగా భావిస్తాడు. అవిధేయత గురించి ఏదైనా అవగాహన పశ్చాత్తాపానికి సంబంధించినది మరియు ఉద్దేశపూర్వక విశ్వాసం, ప్రార్థనల అన్వయింపు మరియు నీతిలో నడవడం ప్రారంభించడానికి పరిశుద్ధాత్మ శక్తి మీద ఆధారపడటం ఆవశ్యకం.

## 4. ఒక శిష్యుడు స్వభావములోనూ మరియు ప్రవర్తనలోనూ యేసు యొక్క స్వారూప్యంలోనికి ఒక రకమైన మరియు నిరంతరంగా కనిపిస్తాడు.

> శిష్యుడు తన బోధకునికి మించినవాడు కాదు, అయితే పరిపూర్ణ శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ అతని బోధకుని వలె ఉంటారు (లూకా 6:40).

కొన్ని మతాలు తప్పుగా బోధించిన విధముగా మనం ఎప్పటికీ దేవుళ్లుగా కాలేము. అంతేకాక మనం ఎన్నిటికీ క్రీస్తువలె పరిపూర్ణంగా ఉండము, ఆయన మన పాపాన్ని కప్పి ఉంచేవాడుకాదు, మరియు మనలోని ఆయన పరిశుద్ధాత్మ ద్వారా, మన మాటలు మరియు క్రియలు కాలక్రమేణా దేవుణ్ణి మరింత ఎక్కువగా మహిమపరచేవిగా చేస్తాడు. తర్ఫీదులో నేర్చుకోవడం, సమర్పణ మరియు నీతిలో అభ్యాసం ఉంటుంది. శిష్యుడు అంటే ఏమిటో మరియు వారు ఎటువంటి గుణ లక్షణాలు ఉంటాయో ఇప్పుడు మనకు తెలుసు, అయితే నిజమైన శిష్యత్వంలో ఇంకా ఏమి ఇమిడి ఉన్నాయి? దీనిని ఇప్పుడు మనం పరిశీలన చేద్దాము.

## శిష్యులను ఎవరు తయారు చేస్తారు?

ప్రభువు తన అనుచరులకు వివిధ వరములను అనుగ్రహిస్తాడు - కొందరు కాపరులుగానూ, యువత సేవకులుగానూ, సంగీత దర్శకులుగానూ మరియు మొదలైన వారిగానూ పిలవబడతారు, అయితే ప్రతి విశ్వాసి శిష్యుడుగా ఉండడానికి పిలువబడ్డాడు. దీనర్థం ఏమిటంటే, ప్రతి క్రైస్తవుడు సన్నిహిత సంబంధంలో ఉన్న ఇతర విశ్వాసుల అవసరాలకు దేవుని వాక్యాన్ని అన్వయించడానికి తగిన పరిణతను పొందవలసిన అవసరం ఉంది ప్రభువైన యేసు చేసిన విధముగా క్రమంగానూ మరియు ఉద్దేశంతోనూ జరిగించాలి. శిష్యులనుగా చేయడం అంటే జీవితాంతం మరొకరితో లేదా ఇతరులతో సమయం గడపడం, ప్రోత్సహించడం, హెచ్చరించడం మరియు అంతే ముఖ్యముగా వారికి ఒక మాదిరిగా ఉండడం ద్వారా దేవుని వాక్యాన్ని అర్థం చేసుకోవడానికి మరియు దానికి విధేయత చూపించడంలో వారికి సహాయం చేయడం. జ్ఞాపకం ఉంచుకోండి, మత్తయి 28:19, "అందరినీ శిష్యులనుగా చేయుడి" అని చెపుతుంది. ఈ సందర్భంలో, అందరు అంటే అందరూ అని అర్థం.

కాపరులు, ఆరాధన నాయకులు, బైబిలు అధ్యయన నాయకులు లేదా ఇతర సాధారణ పరిచారకులుగా మనం ఈ పిలుపు నుండి మినహాయించబడ్డారా? లేదు. నిజానికి, ఆయనకు లోబడినడిపించు వారి నుండి దేవుడు ఎక్కువగా ఎదురుచూస్తాడు. దీని గురించి లేఖనం చెపుతున్న దానిని చూడండి:

యేసు ఇలా అన్నాడు: "దాసుడు తన యజమానుని కంటె గొప్పవాడు కాడు, పంపబడినవాడు తన్ను పంపిన వాని కంటె గొప్పవాడు కాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (యోహాను 13:16).

అపొస్తలుడైన పౌలు ఇలా చెప్పుచున్నాడు, "పర పక్షమందుండు వాడు మనలను గూర్చి చెడు మాట యేదియు చెప్పనేరక సిగ్గుపడునట్లు అన్నిటి యందు నిన్ను నీవే సత్కార్యముల విషయమై మాదిరిగా కనుపరచుకొనుము. (**తీతు 2:7**).

మీకు దేవుని వాక్యము బోధించి, మీపైని నాయ కులుగా ఉన్న వారిని జ్ఞాపకము చేసికొని, వారి ప్రవర్తన ఫలమును శ్రద్ధగా తలంచుకొనుచు, వారి విశ్వాసమును అనుసరించుడి (హెబ్రీ 13:7).

ప్రభువైన యేసు శ్రేష్టమైన బోధకుడు, అయితే శిష్యులు తరచుగా ఆయనను ఇలా అడిగారు, "దీని అర్థం ఏమిటి?" ప్రభువు నిలిచి, వారికి వివరించడానికి, వారి ప్రశ్నలకు సమనధానమివ్వడానికి ప్రభువు సుముఖత చూపించారు. వారిని శిష్యులనుగా చేయడం కంటే వారితో స్వస్థతలు జరిగించటము, బోధించడం వంటి ఇతర అంశాలు అంతముఖ్యమైనవి కాదని నిరూపించింది! ఇతరులను శిష్యులనుగా చేయడంలో దేవుడు ఉంచే విలువనూ మరియు ప్రాధాన్యతలనే యేసు జీవితం వెల్లడి చేసింది. మత్తయి 9:35—38 లో, ఎక్కువ మంది పనివారల కోసం ప్రార్థించమని ప్రభువైన యేసు అపొస్తలులకు చెప్పాడు.

అప్పుడు యేసు వారి సమాజ మందిరాలలో బోధిస్తూ, రాజ్య సువార్తను ప్రకటిస్తూ, ప్రజలలోని ప్రతి రోగాన్ని మరియు ప్రతి రోగిని స్వస్థపరుస్తూ, అన్ని పట్టణాలు మరియు గ్రామాలలో తిరిగాడు. అయితే ఆయన జనసమూహములను చూచినప్పుడు, వారు కాపరి లేని గొట్టెలవలె అలసిపోయి చెల్లాచెదురైయుండిరి గనుక వారిపట్ల కనికరము కలిగియున్నాడు. అప్పుడు ఆయన తన శిష్యులతో ఇలా అన్నాడు: "పంట నిజంగా విస్తారంగా ఉంది, అయితే పనివారు తక్కువ. కాబట్టి తన కోతకు పనివారిని పంపమని పంట యజమానుని ప్రార్థించండి."

పాటుపడేవాడు ఆత్మీయ పనివాడు, అతడు శిష్యుడుగానూ మరియు శిష్యులనుగా తయారు చేయువాడుగానూ ఉన్నాడు. ప్రతి విశ్వాసి ఈ పాటుపడే వాని ఉద్యోగం కోసమైన సిద్ధాంతంలో అర్హత సాధించినవాడుగా ఉన్నాడు. అయితే విశ్వాసంలో అల్పమైన వారిని నడిపించడానికీ, వారికి బోధించడానికీ లేదా వారికి ఒక మాదిరిగా ఉండడానికి అర్హత పొందినవారిగా ఎంతమంది విశ్వాసులు క్రీస్తును నమ్మకంగా అనుసరిస్తున్నారు? ప్రతి క్రైస్తవుడు పాటుపడే సేన కోసం సామర్థ్యంగల సేవకుడిగా ఉన్నాడు. ప్రభువైన యేసు అప్పుడు ఆ ప్రజల కోసం శ్రమ పడ్డాడు మరియు ఇప్పుడు ప్రజల కోసం శ్రమలుపొందుతున్నావా? వ్యక్తిని పాపమునుండి రక్షించేవాడు యేసుక్రీస్తే. ఆతరువాత ప్రభువు చేసిన విధముగా రక్షణనొందిన వారిని పరిణత చెందిస్తూ శిష్యులుగా

తయారు చెయ్యడంలో మన వంతు కర్తవ్యం ఇక్కడ ఆరంభం అవుతుంది. అవును, మనం సువార్తను ప్రకటించవలసిన అవసరం ఉంది, మరియు యేసు క్రీస్తును స్వీకరించడానికి ఆహ్వానాన్ని ఇవ్వాలి, అలాగే శిష్యులను తయారు చేయడం కూడా అంతే ముఖ్యం! మనము దీనిని ఏ విధంగా చేస్తాము? "ఒక శిష్యుడిని తయారు చెయ్యడం" అంటే మరొకరు క్రీస్తును అనుకరించేవారిగా మారడంలో సహాయం చేయడం. ఇది నాయకత్వంతో ప్రారంభమవుతుంది,

మరియు ఆయన కొందరిని అపొస్తలులుగా, కొందరిని ప్రవక్తలుగా, మరికొందరిని సువార్తికులుగా, మరి కొందరిని కాపరులుగా మరియు బోధకులుగా, సేవ చేసే పని కోసం, క్రీస్తు శరీరాన్ని నిర్మించడానికి పరిశు ద్ధులను సిద్ధం చేశాడు (ఎఫెసీ 4:11-12).

సంఘ నాయకులు ప్రభువైన యేసు యొక్క బోధలను సన్నిహితంగా అనుసరించడం చేత క్రైస్తవ జీవితాన్ని జీవిస్తున్నందున, ఇతరులు బోధించడానికీ, హెచ్చరించడానికీ, దేవుడు వారి జీవితంలో జరిగించిన అనుభవము యొక్క జ్ఞానాన్నీ మరియు బలాన్నీ పంచుకొనేలా వారికి బోధిస్తారు మరియు హెచ్చరిస్తారు. ఇది ఇతరులలో విశ్వాసమునూ మరియు పరిణతనూ పునరుత్పత్తి చేస్తుంది అనేది ముఖ్య తలంపు, కాబట్టి ప్రతిగా వారు ఇతరుల జీవితాలను తాకగలరు (2 తిమోతి 2:2). మీరు ఈ క్రింది నిర్వచనాన్ని అధ్యయనం చేస్తున్నప్పుడు, శిష్యులను తయారు చెయ్యడానికి సంబంధించి నొక్కి చెప్పబడిన అంశాలను ప్రత్యేకంగా గమనించండి. మీరు సమీపంగా గమనించినట్లయితే, ఈ నిర్వచనం క్రీస్తు తన శిష్యులకు తెలియజేసిన ఉద్దేశ్యం మరియు ప్రక్రియను వివరిస్తుందని మీరు గమనించవచ్చు. ఈ నిర్వచనాన్ని ధ్యానించడానికి కొంత సమయం తీసుకోండి.

> ***శిష్యులను తయారు చెయ్యండి***: (గ్రీకు భాషలో ఇది క్రియ") "మాథేటేయో," అంటే శిష్యుడిని తయారు చెయ్యడం అని అర్థం. (మత్తయి 28:19; అపొ.కా. 14:21). శిష్యుడిని చేసే ఉద్దేశ్యంతో ఉపదేశించడం (మత్తయి 13:52). ఇది ఖచ్చితంగా అంతర్లీనమైనప్పటికీ, "శిష్యులను తయారు చెయ్యండి" అనే దానికి ఖచ్చితంగా సమానం కాదు. "శిష్యులను తయారు చెయ్యండి" అనే పదం నూతన విశ్వాసులు క్రీస్తును వెంబడించడానికి, ప్రభువైన యేసు ప్రభుత్వానికి లోబడడానికి మరియు కరుణతో కూడిన ఆయన సేవను ' తీసుకోవడానికి బోధించడం చేత మనసు, హృదయం, చిత్తం దేవుని' కోసం గెలవబడాలి అనే వాస్తవం మీద మరింత ప్రాముఖ్యతను నిలుపుతుంది. దీనిలో మనుష్యులను 'ఉపాధ్యాయునికి శిష్యులుగా' ప్రభువైన యేసుతో సంబంధంలోనికి తీసుకురావడం, మరియు దేవుని ఉపదేశపు కాడిని అధికార పూరితంగా స్వీకరించేలా చేయడం, ఆయన వాక్కులు సత్యం అని అంగీకరించడం, మరియు సత్యమైన ఆయన చిత్తానికి లోబడడం అనేవి ఇమిడి ఉన్నాయి (మత్తయి 11:29)

పౌలు తన పూర్తి పరిచర్యలో ఈ ప్రవర్తనను యదార్థంగా మాదిరి చూపించాడు. అతడు ఎఫెసులో మూడు సంవత్సరాలు గడిపాడు, వ్యక్తిగతంగా విశ్వాసులను "దేవుని సంకల్పం అంతటి"లో శిష్యులనుగా తయారు చేసాడు, తద్వారా వారు క్రీస్తులో పరిణతి చెందుతారు (అపొ.కా. 20:27-31). అతడు నాయకులను కూడా శిష్యులుగా సిద్ధపరచాడు, వారు తమ శక్తినీ మరియు సమయాన్ని ఇతర విశ్వాసులకు బోధించడానికి వెచ్చించమని వారికి నేర్పించాడు (2 తిమోతి 2:2). పౌలు మరియు బర్నబాలు "వారు ఆ పట్టణములో సువార్త ప్రకటించి అనేకులను శిష్యులనుగా చేసిన తరువాత లుస్త్రకును ఈకొనియకును అంతియొకయకును తిరిగి వచ్చి శిష్యుల మనస్సులను దృఢపరచి విశ్వాసమందు నిలుకడగా ఉండవలెననియు, అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి." (అపొ.కా. 14:21-22).

బలపరచడం అంటే వారు దేవుని వాక్యాన్ని పంచుకొన్నారు అని అర్థం మరియు ప్రోత్సహించడం అంటే విశ్వాసులు క్రీస్తు ఆజ్ఞలకు లోబడడానికి, వాటిని సహించడానికి వారు బతిమిలాడారు మరియ ప్రోత్సహించారు అని అర్థం.

# క్రీస్తు మాదిరినే అనుసరించాలి

శిష్యుల ప్రణాళిక యొక్క మూడవ భాగానికి చేరుకున్నాము - ఉద్దేశపూర్వక సంబంధం ద్వారా క్రీస్తు యొక్క మాదిరిని అంగీకరించడం. ఇతరులను శిష్యులనుగా తయారు చెయ్యడం గురించిన ఒక శ్రేష్టమైన మాదిరిని ప్రభువైన యేసు మనకు చూపించాడు. ప్రభువైన యేసు చెప్పాడు,నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని. దాసుడు తన యజమానుని కంటె గొప్పవాడు కాడు, పంపబడినవాడు తన్ను పంపిన వానికంటె గొప్పవాడు కాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఈ సంగతులు మీరు ఎరుగుదురు గనుక వీటిని చేసినయెడల మీరు ధన్యులగుదురు (యోహాను 13:15-17).

ఆయన పన్నెండుమంది మనుష్యులను ఎంపిక చేసాడు మరియు వారికి వ్యక్తిగతంగా బోధించాడు. ప్రభువైన యేసు వాగ్దానం ప్రకారం, పరిశుద్ధాత్మ దేవుడు వారిలో నివసించడానికి వచ్చిన తరువాత వారు ఆయన సంఘమునకు స్థాపకులు అయ్యారు. ఈ మనుష్యులు యేసు వారికి బోధించిన దానంతటి విషయంలో నమ్మకమైన నాయకులు మరియు బోధకులుగా ఇతరుల మీద తమ్మును తాము అప్పగించుకొన్నారు.

శిష్యులనుగా తయారు చెయ్యడం లేదా శిష్యత్వం అనేది మనుష్యులు క్రీస్తును అనుసరించేవారిగా మార్చడంలో సహాయం చెయ్యడానికి మనం అనుసరించే ప్రక్రియ. ఈనిర్దిష్టమైన ఈ పదాలు బైబిలులో ఉపయోగించబడనప్పటికీ, ప్రభువైన యేసు తన అనుచరులకు బోధించిన విధానం మరియు లేఖనాలు అంతటిలో మత్తయి 28:19-20 మరియు ఇతర క్రొత్త నిబంధన వచనాల ద్వారా ఈ అంశం స్పష్టంగా తెలియజేయబడింది. తదుపరి అధ్యయనం మనము ఇప్పుడే నేర్చుకున్న ఈనిర్వచనాలకు మరియు శిష్యులనుగా తయారు చెయ్యడం ప్రక్రియకు మధ్య ఉన్న సంబంధాన్ని చూపుతుంది, ప్రత్యేకించి ఇది మీ ప్రభావ పరిధిలో ఉన్నవారికి సంబంధించినదిగా ఉంటుంది. గ్రెగ్ ఓగ్డెన్ నుండి శిష్యత్వం గురించిన ఈ నిర్వచనం సంఘ నాయకులు మరియు విశ్వాసులుగా మనం వినియోగించవలసిన వాక్యానుసారమైన తలంపులను కూడా వివరిస్తుంది

***శిష్యులను తయారు చెయ్యడం/శిష్యత్వం:*** "శిష్యులనుగా తయారు చెయ్యడం అనేది ఒక ఉద్దేశపూర్వక సంబంధం, దీనిలో మనం క్రీస్తులో పరిణత వైపు ఎదగడానికి ప్రేమలో ఒకరినొకరు ప్రోత్సహించడానికి, సన్నద్ధం చేయడానికి మరియు సవాలు చేయడానికి ఇతర శిష్యులతో కలిసి నడుస్తాము. ఇతరులకు కూడా బోధించడానికి శిష్యుడిని సన్నద్ధం చేయడం ఇందులో ఇమిడి ఉంది.ఈ నిర్వచనం శిష్యత్వం అంతటికీ సంబంధించినది అయినప్పటికీ, ప్రత్యేకంగా సంఘములోని నాయకులకు మరియు సంఘంతో వారి సంబంధానికి సంబంధించి నేను చెప్పాలని కోరుతున్నాను. శిష్యత్వం యొక్క ఈ చిత్రం సంఘం  చేయవలసిన దానిని గురించి వివరిస్తుంది మరియు క్రీస్తు తన శిష్యులతో చేసిన దానినికూడా వివరిస్తుంది.

సంఘములో నిజంగా విశ్వాసులను శిష్యులనుగా తయారు చెయ్యడం అంటే వారితో ఉద్దేశపూర్వక సంబంధాలు కలిగి ఉండటం అని అర్థం. ఇది మన బాధ్యత. తనను అనుసరించడానికి లేదా ఆయనతో పాటుగా నడవడానికి ప్రభువైన యేసు తన శిష్యులను పిలిచాడు. అయితే ఆయన తన మొదటి అడుగు తీసుకోవడం ద్వారా ఉద్దేశపూర్వకంగా ఉన్నాడు. ఉద్దేశపూర్వక సంబంధాలు ప్రమాదవశాత్తు జరగవని మనం గ్రహించాలి, నిర్వహించబడే ప్రణాళిక మరియు స్థిరంగా ఉండే ప్రణాళికను ముందుగా నిర్ణయించబడి ఉండవలసిన అవసరం ఉంది. శిష్యత్వ ప్రక్రియను ప్రారంభించడంలో మీకు సహాయపడే ఒక ప్రణాళికను అందించడానికి ఈ చిన్న పుస్తకం తగిన సమాచారంతో నిండి ఉంది.

ఒక శిష్యుడు సమయాన్ని వెచ్చించకుండా, శ్రద్ధతో కూడిన ఆలోచన లేకుండా తన విశ్వాసంలో ముందుకు కొనసాగలేరు. కుటుంబాలు నేడు ఇబ్బందులలో ఉన్నాయి ఎందుకంటే వారికి సహాయం చేయడానికి అందుబాటులో ఉన్న సమాచారం అంతటి గురించి వారికి తెలియదు, లేదా వారు దేవుని వాక్యాన్ని నేర్చుకోవడం మరియు అనుసరించడం ద్వారా వారు ముందుకు కొనసాగడం లేదు. అనేక మంది క్రైస్తవ జంటలు దేవుడు వారి విషయంలో కోరుకునే దానికంటే చాలా తక్కువగా ఉండే

సంబంధాల కోసం నిర్ణయించుకొంటున్నారు. వారికి అవసరమైన సహాయం ఎక్కడ దొరుకుతుందో వారిలో ఎంతోమందికి తెలియదు. వారాంతపు సమావేశాలు, పుస్తకాలు మరియు సలహాలు ఇవ్వడం కూడా సమస్యలను పరిష్కరించడం లేదని కనిపిస్తుంది.

పుస్తకాలు, సమావేశాలలో శ్రేష్టమైన జవాబు దొరుకుతుందని ప్రభువైన యేసు సూచించాడా? లేదు, ఆయన ఇలా చెప్పాడు,

నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని (యోహాను 13:15). సమావేశాలు మరియు సలహాలు చెప్పడం వంటివి సహాయపడతాయని సంఘం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. అయితే క్రైస్తవ జీవితంలో విజయం కోసం మనుష్యులను సన్నద్ధం చెయ్యడంలో అవి శిష్యత్వానికి ప్రత్యామ్నాయం కాదు. యేసు ఎల్లప్పుడూ వ్యక్తిగత మాదిరి మరియు వ్యక్తిగత సంబంధాన్ని పాపానికి వ్యతిరేకంగా మొదటి పోరాటమని వరుసగా చెపుతూ వచ్చాడు. మరొకరి ఆత్మీయ ఎదుగుదల మరియు వారి అభివృద్ధిలో తమను తాము పెట్టుబడిగా పెట్టుకోడానికి ఇష్టత చూపే వారితో సంబంధంలో సమయం గడపడం దీనికి అవసరం. ఇది శిష్యత్వం, అంటే, శ్రమలు మరియు శోధనల ద్వారా జీవిస్తూ మరియు విధేయతను నేర్చుకున్న విశ్వాసి యొక్క ప్రయత్నం-ఇప్పుడు మరొకరితో లేదా ఇతరులతో కలిసి నడవడానికి మరియు వారికి మార్గనిర్దేశం చేయడానికి, బోధించడానికి మరియు వారిని బలపరచడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తి.

ప్రభువైన యేసు ఇతరులను ఏ విధంగా శిష్యులుగా తయారు చేశాడో తెలుసుకోడానికి కేవలం ఆయన జీవితాన్ని ఒక్కసారి పరిశీలించవలసి ఉంది. ఆయన తన చుట్టూ ఉన్నవారికి నిరంతరం పరిచర్య చేశాడు, ఆయన అపొస్తలులు కూడా - వారు నిరంతరం తమ జీవితాలను ఇతరుల జీవితాలలో కుమ్మరిస్తూ, బోధిస్తూ మరియు దేవుని చిత్తాన్ని ఉదహరిస్తూ వచ్చారు. మాదిరుల జాబితా స్వయం స్పష్టంగా ఉంది. నమ్మకమైన తన శిష్యుల ద్వారా కొనసాగించబడడానికి ప్రభువైన యేసు ఏర్పరచిన విధానమే శిష్యత్వం.

మనం సువార్తలను చదువుతూ ఉన్నప్పుడు, క్రీస్తు తన జీవితాన్ని పన్నెండు మంది మనుష్యులకు జీవితాలలో ఏ విధంగా కుమ్మరించాడో మనం చూస్తాము. ఆయన వారిని వెదకి కనుగొన్నాడు, వారు ఆయన అనుసరించడానికి అంగీకరించారు. మూడు సంవత్సరాల కాలంపాటు ఆయన ఉద్దేశపూర్వకంగా వారిని శిష్యులుగా తయారుచేసాడు. వారు నేర్చుకున్నారు, పరిశీలించారు, ప్రశ్నలు అడిగారు, ఆయన బోధలను విన్నారు మరియు ఆయన ప్రవర్తనను అనుకరించడం కూడా ప్రారంభించారు. ఆయన ఎక్కడికి వెళ్లినా, అదే వారి తరగతి గదిలా ఉండేది. ఒక జీవిత పాఠం నుండి మరొక దానికి వెళ్తూ ఉండగా ప్రభువు వారికి బోధించాడు. వారు దేనినైనా అర్థం చేసుకోనప్పుడు, ఆయన నిలిచి వారికి వివరించాడు (మార్కు 4:34). వారికి ఏదైనా అర్థం కానప్పుడు ఆయన వారికి స్పష్టం చేశాడు (మార్కు 8:15-21), మరియు వారికి అవసరమైనప్పుడు వారిలో ఉన్న విశ్వాసపు లోపాన్ని బట్టి ఆయన వారిని మందలించాడు (మార్కు 9:19 - 29).

యేసు తన బహిరంగ పరిచర్య కోసం వెళ్ళాడు, "నా మాదిరిని అనుసరించండి, నా నుండి నేర్చుకోండి, నా శిష్యులుగా ఉండండి" అనే ఉపదేశాలతో తన వద్దకు వచ్చిన వారందరూ తనను అనుసరించాలని ఆయన వారిని ఆహ్వానించాడు. అదే విధంగా విశ్వాసులందరూ ప్రభువైన క్రీస్తు మాదిరిని అనుసరించమని హెచ్చరించబడ్డారు. అంటే ఇతరులను శిష్యులనుగా తయారు చెయ్యడానికి, వారిని బోధించడానికి మరియు విశ్వాసంలో వారిని బలపరచడానికి సమర్పించుకొన్న హృదయంతో ఉద్దేశ పూర్వకంగా వారిని చేరుకోవడం అని అర్థం. తరువాతి విభాగంలో, మనం రెండు నిర్దిష్ట మనుష్యుల గుంపులను పరిశీలిద్దాము. వారికి మన ఉద్దేశపూర్వకత వారు సంఘములో నాయకుల గుంపు. ఇందులో కాపరులు, పరిచారకులు, సిబ్బంది మరియు సాధారణ నాయకులు ఉన్నారు, తరువాత రెండవ గుంపు - ప్రతి విశ్వాసి, మన గుంపు. వారి విషయంలో ఈ శిష్యత్వ అవసరాన్ని మనం ఉద్దేశపూర్వకంగా ఏ విధంగా తీర్చగలం? మనం ఒకసారి పరిశీలన చేద్దాం.

# ప్రతి నాయకుడిని శిష్యునిగా తయారు చెయ్యడం

సమర్థవంతమైన పరిచర్య దానికదే జరుగుతుందా? లేదు! ఒక దర్శనం (సామెతలు 29:18). మరియు ఒక నిర్దిష్ట ప్రణాళిక ఒక క్రమంలో ఉండాలి. గందరగోళానికి వ్యతిరేకంగా దేవుడు మనలను హెచ్చరిస్తాడు (1 కొరింథీ 14:33). మంచి ఉద్దేశాలు తీరికలేని కార్యకలాపాలు, తెలివైన కార్యక్రమాలు మరియు ముఖ్య ఉద్దేశ్యం నుండి కలవరపరచే ఇతర ప్రయత్నాలలోనికి మాత్రమే నడిపిస్తాయని నాయకత్వంలో ఉన్నవారికి తెలుసు. మన సంఘములలో శిష్యత్వానికి దేవుని పిలుపును మనం నెరవేర్చాలంటే, దర్శనము, వ్యూహాత్మక ప్రణాళిక మరియు ఆచరణాత్మక అమలు చెయ్యడం ఉండాలి. సంఘములో ఒక నాయకుడు దేవుని వాక్యాన్ని యెరిగి యుండాలి. మరియు విధేయతలోనూ మరియు శక్తితో జీవించడానికి సమర్పించుకొని ఉండాలి. ఎవరూ ఎప్పుడూ పరిపూర్ణంగా ఉండరు, అయితే ఒక శిష్యుని జీవితాన్ని విశ్వాసి అర్థం చేసుకోవాలి మరియు మరొకరిని నడిపించగలిగేలా ఉండే మార్గములో నడుస్తూ ఉండాలి. మన సాధనాలు చూపుతూ ఉన్న విధముగా, శిష్యత్వ పరిచర్యకు ఒక ప్రక్రియ మరియు క్రమం ఉంది. అనేక మంది క్రైస్తవులు, సంఘములో నాయకులు కూడా ఉన్నారు, వారు అనుదిన దైవధ్యానాలు, క్రీస్తులో నిలిచి యుండడం, విశ్వాసం యొక్క పునాది సత్యాలలో నిలిచి యుండడం మరియు జీవిత భాగస్వాములు మరియు పిల్లలను సంరక్షించడంలో బైబిలు ఉపదేశం గురించిన ప్రాముఖ్యత విషయంలో తమ్మునుతాము శిక్షణలో ఉంచుకోలేదు. ఆ కారణంగా నాయకులు ముందుగా ఈ శిక్షణను తీసుకోవాలని మేము సిఫారసు చేయుచున్నాము.

**ఎందుకు** ఇది మొదటిదిగా ఉంది? ఎందుకంటే విశ్వాసులు తమను తాము అర్థం చేసుకొనని మరియు తమకు తాము అన్వయించుకొనని జీవనశైలిలోనికి ఇతర వ్యక్తులను నడిపించలేరు. నాయకులు వారి స్వంత జీవితాలలో దేవుని చిత్తాన్నీ, మార్గాలను తెలుసుకొని మరియు దానిని అనుసరించడం తెలుసుకోలేకపోయినట్లయితే, శరీరానికి తీవ్రమైన పరిణామాలు ఉంటాయి ఎందుకంటే వారి కుటుంబాలు ఒక క్రమంలో లేవు (తీతు 2:7; 1 తిమోతి 3:4-12).

మేము అందించే చేతి పుస్తకాలను చదువవలసినదిగా కాపరులను ప్రోత్సహించుచున్నాము. మరియు ఈ అధ్యయనం యొక్క ఫలాన్ని వ్యక్తిగతంగా వారు మొదట అనుభవించాలి. అప్పుడు, నిరీక్షణతోనూ మరియు ఒప్పుదలతోనూ మీ నాయకత్వంలోని వ్యక్తులను శిష్యులనుగా తయారు చెయ్యడం ఆరంభించవచ్చు. ఎఫ్.డి.యమ్. (FDM) నుండి ఈ మూడు చేతి పుస్తకములను అధ్యయనం చెయ్యమని మేము మీకు సిఫారసు చేయుచున్నాము:

*క్రైస్తవ పునాది సత్యాలు: శిష్యుడికి ఒక బలమైన పునాది, వివాహం ఒక పరిచర్య క్రమం, మరియు తల్లిదండ్రులుగా పిల్లల్ని పెంచడం ఒక పరిచర్య క్రమం.* ఎలక్ట్రానిక్ ప్రతులు www.discipleshipworkbooks.com నందు ఉచితంగా దొరుకుతాయి, లేదా ముద్రణ ప్రతులు www.fdm.world నందు అందుబాటులో ఉన్నాయి.

ఒక పుస్తకాన్ని చదివి, నియమాలను నమ్మకంగా అన్వయించుకొంటూ, ముందుకు సాగడానికి ఇష్టపడే పెద్ద లేదా నాయకుడు ఇతరులను శిష్యులనుగా తయారు చెయ్యడం ప్రారంభించవచ్చు. గత పది సంవత్సరాలుగా, స్థానికంగానూ, జాతీయంగానూ మరియు విదేశాలలోని సంఘములలో ఈ క్రమం జరుగుతూ ఉండడం మనం చూసాము. దీనిలో భాగస్వాములుగా ఉన్న విశ్వాసులలో నిరీక్షణ, పరివర్తన మరియు దేవుని గొప్ప శక్తిని మహిమపరచడం కనిపిస్తూ ఉంది.

ఈ సాధనంతో ఇతరులను శిష్యులనుగా తయారుచేస్తూ ఉండగా వారు తమ జీవితాలలోనూ, కుటుంబాలలోనూ సూత్రాలను అన్వయించుకొంటున్నారనే దానిని నిర్ధారించుకోవడానికి అనుసరణ ముఖ్యం. జవాబుదారీతనం లేకుండా స్థిరత్వం కష్టమని మేము కనుగొన్నాము. అనేక మంది క్రైస్తవులు, సంఘం నాయకత్వంలో ఉన్నవారు కూడా, ఈ రంగాలలో దేవుని హెచ్చరికల విషయంలో రాజీ పడడం వలన కలిగే పరిణామాలను నిజంగా అర్థం చేసుకోలేరు. కాపరి చాలా జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఉంది, దేవుని వాక్యంలోని సత్యాలు కేవలం సూచనలు మాత్రమే కాదని స్పష్టంగా తెలియపరచాలి.

నీ విమోచకుడును ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడునైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు: "నీకు ప్రయోజనము కలుగునట్లు నీ దేవుడనైన యెహోవానగు నేనే నీకు ఉపదేశము చేయుదును. నీవు నడవవలసిన త్రోవను నిన్ను నడిపించుదును. నీవు నా ఆజ్ఞలను ఆలకింపవలెనని నేనెంతో కోరుచున్నాను, ఆలకించిన యెడల నీ క్షేమము నదివలెను, నీ నీతి సముద్ర తరంగములవలెను ఉండును. నీ పిల్లల పెంపకముము ఇసుకవలె విస్తారమగును. నీ గర్భఫలము దాని రేణువులవలె విస్తరించును వారి నామము నా సన్నిధినుండి కొట్టివేయబడదు, మరువబడదు" (యెషయా 48:17-19).

దేవుడు తన ప్రతి బిడ్డలు ప్రతి ఒక్కరిలోనూ, ప్రతి ఒక్కరి ద్వారానూ మహిమపరచబడాలని చాలా కోరుకుంటున్నాడు. క్రీస్తు కోసం శ్రేష్టమైన పరిచారకులుగా చేసే తీరిక లేని కార్యకలాపం కాదు. అయితే అది దేవుని చిత్రాన్ని జరిగిస్తుంది (1 సమూ 15:22-23). నాయకత్వం కోసం పరిగణించబడే వారి స్వభావం గురించి దేవుడు కాపరులకు హెచ్చరికలను కూడా ఇస్తాడు.

ఒక వ్యక్తి తన ఇంటిని ఏ విధంగా పాలించాలో తెలియకపోతే, అతడు దేవుని సంఘమును ఏ విధంగా చూసుకుంటాడు? (1 తిమోతి 3:5)

మరియు వారు మొదట పరీక్షింపబడవలెను, తరువాత వారు అనింద్యులైతే పరిచారకులుగా ఉండవచ్చును (1 తిమోతి 3:10).

మరియు వారు మొదట పరీక్షింపబడవలెను, తరువాత వారు అనింద్యులైతే పరిచారకులుగా ఉండవచ్చును. (పరిచారకులుగా) (1 తిమోతి 3:10).

పై లేఖనాలలో ఒకటి "మొదట పరీక్షించబడవలెను'' అని చెపుతుంది., అంటే ఈ నిర్దిష్ట విభాగాలలో దేవుని చిత్తానికి శ్రద్ధ చూపించడం మరియు దానిని నెరవేర్చడంలో నమ్మకమైన విధేయత చూపడము అని అర్థం. కాపరికి అధికారం ఉంది మరియు అతని నాయకత్వం లోని వారిని శిష్యులనుగా తయారు చెయ్యడానికి దేవుడు వారికి ఆజ్ఞాపించాడు. శరీరానికి క్షేమాభివృద్ధి కలుగజేయడం కోసం ప్రభువు నుండి విశిష్టమైన వరాలు పొందిన గొర్రెలు మొదట శిష్యులుగా ఉండాలి మరియు విధేయతతో ఉండాలనే ఉద్దేశాన్ని కనుపరచడానికి ఒక సమయాన్ని తీసుకోవాలి. ఒక కాపరి తన నాయకత్వంలోని వారు తమ జీవితాలలో ఈ హెచ్చరికలను అత్యవసరమైన ప్రాధాన్యతలుగా అమలు చెయ్యబడవలసిన అవసరతగా చూడడానికి వారిని హెచ్చరించడం చాలా ప్రాముఖ్యం.

యౌవనమునుబట్టి ఎవడును నిన్ను తృణీకరింపనియ్యకుము గాని, మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను, విశ్వాసులకు మాదిరిగా ఉండుము (1 తిమోతి 4:12).

మీలో ఉన్న పెద్దలను నేను ఉపదేశిస్తున్నాను, నేను తోటి పెద్దను మరియు క్రీస్తు బాధలకు సాక్షిని మరియు బహిర్గతం చేయబోయే మహిమలో భాగస్వామిని కూడా: మీ మధ్య ఉన్న దేవుని మందకు కాపరి, పర్యవేక్షకులుగా సేవ చేయండి. బలవంతం ద్వారా కాదు అయితే ఇష్టపూర్వకంగా, నిజాయితీ లేని లాభం కోసం కాదు అయితే ఆత్రంగా, లేదా మీకు అప్పగించబడిన వారిపై ప్రభువులుగా కాకుండా, మందకు ఉదాహరణగా ఉండండి మరియు ప్రధాన కాపరి ప్రత్యక్షమైనప్పుడు, మీరు వాడిపోని కీర్తి కిరీటాన్ని పొందుతారు (1 పేతురు 5:1-4).

నాయందు నిలిచియుండుడి, మీ యందు నేనును నిలిచియుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచి యుంటేనేగాని తనంతట తానే యేలాగు ఫలింపదో, ఆలాగే నాయందు నిలిచియుంటేనేకాని మీరును ఫలింపరు. ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నా యందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచి యుందునో వాడు బహుగా ఫలించును. నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు. ఎవడైనను నాయందు నిలిచియుండని యెడల వాడు తీగెవలె బయట పారవేయబడి యెండిపోవును. మనుష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును. నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును. మీరు బహుగా ఫలించుటవలన నా తండ్రి మహిమపరచబడును, ఇందువలన మీరు నా శిష్యులగుదురు (యోహాను 15:4-8).

కాపరులు తమ నాయకత్వంలో ఉన్నవారికి ఈ సమాచారాన్ని పరిచయం చేసినప్పుడు కొంత వ్యతిరేకతను ఎదుర్కోవడం సాధారణం. కొందరు నిరుత్సాహానికి గురవుతారు, కొందరు బెదిరింపులకు గురవుతారు, మరికొందరు దీనిని అనవసరంగా భావించవచ్చు లేదా తమకు సహాయం అవసరం లేదని భావించవచ్చు. 1 తిమోతి 3:1-12 మరియు తీతు 2:7లో దేవుని హెచ్చరికలను అనుసరిస్తూ ఉండగా సందేహించు వారిని ధైర్యపరచుడి. నాయకులుగా, ఎవరికైనా సూచనలు ఇవ్వడం, శిష్యులనుగా చేయడం లేదా ఆలోచనలు చెప్పడానికి ప్రతి అవకాశానికి వారు దేవునికి బాధ్యులుగా ఉంటారు. ఒక కాపరి ఆమోదంతో వారు సేవ చేస్తూ ఉన్నందున, వారి మాటలు మరియు క్రియల విషయంలో కాపరి జవాబుదారీగా ఉండటం ప్రత్యేకంగా చాలా జ్ఞానయుక్తంగా ఉంటుంది.

కొత్త వ్యక్తులు సంఘ నాయకత్వంలో భాగస్వాములు కావాలని కోరుకొన్నప్పుడు, కాపరి గానీ లేదా నియమించబడిన వ్యక్తి గానీ వారిని ఈ పరికరాల ద్వారా శిష్యులనుగా తయారు చెయ్యాలి మరియు పరిశీలన కోసం ఒక సమయమును అనుమతించాలి. వారు ఈ సూత్రాలను నమ్మకంగా అన్వయించుకోవాలి, మరియు వారు ఒక స్థానాన్ని తీసుకోడానికి ముందు వారు నేర్చుకున్న సత్యాల యొక్క అవగాహనను కనుపరచాలి. వారు వివాహం చేసుకోకపోయినా లేదా వారికి పిల్లలు లేకపోయినా వారు ఈ మూడు పుస్తకములను చదివేలా చూడాలని మిమ్మును మేము బతిమిలాడుచున్నాము. సంఘం సంఘర్షణ పడుతున్న విభాగాలలో పరిచర్య చేయడానికి గానీ లేదా శిష్యులనుగా తయారు చెయ్యడానికి గానీ వారిని సిద్ధం చేస్తుంది.

అనేక మంది కాపరులు ఎన్నడూ శిష్యులుగా చేయబడరు మరియు యేసు తన శిష్యులతో స్థిరపరచిన నమూనాను చూపడం ద్వారా పరిణతి చెందిన విశ్వాసి కొంత సమయం పాటు వారికోసం వెచ్చించడంలోని ప్రభావాన్ని వారు అనుభవించలేదు. ఇది ఎవరికైనా పుస్తకాన్ని ఇచ్చి, వారు నేర్చుకున్న వాటిని అడగడానికి వారితో యాదృచ్ఛికంగా కలవడం కాదు. లేదా వారు తరగతికి రావడం మరియు/లేదా తమంతట తాముగా దృశ్య చిత్ర శ్రేణి (వీడియోలను చూడడం కూడా కాదు. శిష్యులనుగా తయారుచెయ్యడంలో కలిసి బైబిలు సత్యాలను క్రమంగా చదవడం మరియు ధ్యానించడం, సమస్యగా ఉన్న భాగాలను గుర్తించడంలోనూ, లక్ష్యాలను ఏర్పరుచుకోవడంలో సహాయం చెయ్యడం మరియు జవాబుదారీతనం కోసం ఒక ఆధారాన్ని ఏర్పరచుకోవడం అనేవి ఉంటాయి. మా పుస్తకాలు ఈ రకమైన సహవాసము, బోధ మరియు అనుసరణను సాధించడానికి సిద్ధపరచబడ్డాయి.

ఈ పరికరాలను పరిచయం చేయడం మరియు దానిని నమ్మకంగా అన్వయించడం ద్వారా, ఒక కాపరి శిష్యులకు బోధించడంలోనూ మరియు శిక్షణ ఇవ్వడంలోనూ యేసు మాదిరిని అనుసరిస్తున్నాడు. ఇలా చేస్తున్న కాపరులు మందలో అద్భుతమైన ఆత్మీయ వృద్ధిని చూస్తున్నారని మాకు అనుభవం ద్వారా తెలుసు. ఇప్పటికే తీరిక లేకుండా ఉన్న జీవితం అనుమతించే దాని కంటే ఈ ప్రక్రియ ఎక్కువ సమయం తీసుకుంటుందని అనేకమంది భావిస్తూ ఉండవచ్చు అని మేము అర్థం చేసుకున్నాము, అయితే ఈ జీవనశైలి మరియు ఈ అభ్యాసం నుండి వచ్చే బైబిలు సత్యాలు జీవితాన్ని మార్పు చేసేవి అని మేము చాలినంతగా నొక్కి చెప్పలేము! విశ్వాసులు దేవుని మార్గాలనూ ఆయన చిత్తాన్నీ తెలుసుకొని అనుసరించడంలో సహాయం చేయడానికి ఈ శిష్యులనుగా చేయడంలోని ఈ పద్ధతిని మన ప్రభువైన యేసు మరియు అపొస్తలులు ఉపయోగించినట్లయితే, మనం సమయాన్ని కేటాయించకుండా ఉండడాన్ని ఏ విధంగా సమర్థించగలం? జ్ఞాపకం ఉంచు కోండి, శిష్యులనుగా తయారు చెయ్యడం అనేది ప్రతి విశ్వాసి కోసం మరియు ఇది దేవుడు ఆజ్ఞాపించినది. నాయకులు మాదిరి చేత నడిపించాలి.

> నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని. దాసుడు తన యజమానుని కంటె గొప్పవాడు కాడు, పంపబడిన వాడు తన్ను పంపిన వాని కంటె గొప్పవాడు కాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఈ సంగతులు మీరు ఎరుగుదురు గనుక వీటిని చేసినయెడల మీరు ధన్యులగుదురు (యోహాను 13:15-17).

# ప్రతి విశ్వాసిని శిష్యునిగా తయారు చెయ్యడం

యేసు యొక్క గొప్ప ఆజ్ఞ, ''కాబట్టి మీరు వెళ్లి శిష్యులనుగా చెయ్యండి'' (మత్తయి 28:19-20), ఇది విశ్వాసులందరికీ వర్తిస్తుంది. అయినప్పటికీ అనేక మంది క్రైస్తవులు శిష్యులుగా ఉండడానికి సంబంధపరచుకోలేరు. ఎందుకంటే అనేకమంది దీనిని ఉన్నతవర్గంగా భావిస్తారు, దీనికి వారు అర్హులు కాదు అని భావిస్తారు. ఇది క్రైస్తవ విశ్వాసం యొక్క ప్రాథమిక సత్యాలను నేర్చుకునే శిష్యత్వపు తరగతి అని అనేకమంది నమ్ముతారు. అనేక సంఘాలు శిష్యులను తయారు చెయ్యడం ఒక్క సారి జరిపించబడే తరగతి అని చూస్తారు, అయితే "శిష్యులనుగా చేయండి" అని ప్రభువైన యేసు చెప్పినప్పుడు ఆయన ఉద్దేశం ఇది కాదు. ఆయన మన మాదిరి, మరియు ఆయన విధానం మరింత వ్యక్తిగతమైనది మరియు స్థిరమైన సమయాన్ని తీసుకుంది. తన అనుచరులు బోధించడం, ప్రోత్సహించడం మరియు ఒకరినొకరు జవాబుదారీగా ఉంచుకోవడం ద్వారా ఒకరి విషయంలో

ఒకరు పాలుపంపులు పొందాలని క్రీస్తు ఉద్దేశించాడు. కలిసి ప్రార్థించడం మరియు మన పాపాలను ఒకరితో ఒకరు ఒప్పుకోవడం గురించి కూడా బైబిలు మట్లాడుతుంది. ఎంతమంది విశ్వాసులు ఈ జీవన విధానంలో నడుస్తున్నారు, లేదా వారి విషయంలో ఇది దేవుని ప్రణాళిక అని ఎంత మందికి తెలుసు? శిష్యులుగా ఉండేందుకు క్రీస్తు వారిని పిలిచాడని ప్రతి క్రైస్తవుడు తెలుసుకోవాలి. మరియు వారు కూడా "శిష్యులను తయారు చెయ్యడానికి'' పిలవబడ్డారని ప్రతి క్రైస్తవుడు తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఈ సొవార్తీకరణలోనూ మరియు దేవుని పిల్లలను సన్నద్ధం చేయడంలోనూ సంఘం ఒక శక్తివంతమైన శక్తిగా ఉండాలి.

తీతు 2:1-10లో, సంఘములో శిష్యులను తయారుచెయ్యాలని అపొస్తలుడైన పౌలు తీతుకు సూచిస్తున్నాడు. వృద్ధులైన విశ్వాసులు యవ్వనులైన విశ్వాసులకు బోధించాలి, వారిని హెచ్చరించాలి, పరిశుద్ధత మరియు బలమైన సిద్ధాంతం మరియు స్వీయ-నియంత్రణ ఆధారంగా మంచి క్రియల విషయంలో వారి స్వంత ప్రవర్తన ఎల్లప్పుడూ మాదిరిగా ఉండేలా చూసుకోవాలి.

మరియు హెబ్రీ 5:12-14లో, విశ్వాసులు పరిణతి చెందాలని, పసిబిడ్డల వలే కాకుండా, దేవుని వాక్యమనే మాంసాహారం మీద పోషించబడడానికి శక్తిమంతులుగా ఉంటారని రచయిత తెలియజేస్తున్నాడు. ఈ రకమైన ఆత్మీయ పురోభివృద్ధి శిష్యత్వానికి చిహ్నంగా ఉంది. ఇతరుల జీవితాలలో పాలుపంచుకోవడం మరియు వారికి సమయాన్ని వెచ్చించడం మరియు వారు తమ జీవితంలో దేవుని చిత్తాన్ని నెరవేర్చడం తెలుసుకోవడంలో వారికి సహాయం చేయడానికి ఇది పిలుపు. ఈ పిలుపు కేవలం ఒక కాపరికి మరియు అతని సిబ్బందికి మాత్రమే పరిమితం కాలేదని కూడా మనం చూస్తాము. కాపరి మరియు అతని సిబ్బంది విశ్వాసులకు శిష్యత్వం కోసం ఈ ప్రణాళికను అమలు చేయడం విషయంలో వారికి రుణపడి ఉండవలసి ఉంది. ప్రతి విశ్వాసి తమ ప్రభువైన యేసు క్రీస్తుకు సమర్పణతో కూడిన శిష్యునిగా మారే అవకాశం గురించి ఉత్సాహంగా ఉండాలి. నాయకత్వం దీనిని మాదిరికరంగా చూపించాలి. అయితే దర్శనాన్నీ, వ్యూహాలను కాపరి స్పష్టం చెయ్యకుండా అది జరుగదు. మేము అందించే చేతి పుస్తకములు దేవుని వాక్యాలతోనూ, సత్యాలతో నిండి ఉన్నాయి,

ఆత్మీయ ఎదుగుదలకు ఉపయోగించే సాధనాలు, దేవుడు వారి జీవితంలో ఉంచిన మూడు ప్రాధాన్యతలను పరిశుద్ధులు సంరక్షించడంలో సన్నద్ధం చేయడం కోసం ఇవి ప్రయోజనకరమైన సాధనాలుగా ఉంటాయి. క్రమశిక్షణ కలిగిన జీవితం జీవించడం యొక్క ఆవశ్యకత మరియు దాని విలువను గురించి దేవుడు తన వాక్యం అంతటి ద్వారా మాట్లాడుతున్నాడు. ఈ పుస్తకంలో నిర్దేశించబడిన హెచ్చరికలు మరియు దశలను మీరు అనుసరించిన యెడల, కొత్త నమూనాలు అభివృద్ధి చెందుతాయి మరియు జీవితాలు మార్చబడతాయి. ఈ ప్రక్రియలో గానీ లేదా వ్యూహంలో గానీ అనుసరణ విధానం చాలా ప్రాముఖ్యమైన భాగం మరియు ఇది లేఖనము మీద ఆధారపడి ఉంటుంది. శిష్యత్వం వృద్ధి చెందుతుందని అనుసరణ విధానం నిర్ధారిస్తుంది.

అనేక సంఘాలకు నిర్దిష్ట కార్యక్రమాలు లేదా పరిచర్యలు ఉంటాయి. వారి సభ్యుల యొక్క ప్రతి జీవిత దశను లక్ష్యంగా చేసుకొని ఉంటాయి. ఇది గొప్పది. అయితే వాటిలో బోధించబడుతున్నది నిజంగా ప్రాముఖ్యమైనది. కొన్ని విలక్షణమైన పరిచర్యలను

మరియు ఈ ప్రాంతాలలో మీ శిష్యత్వ ప్రక్రియ కోసం మీరు ఎఫ్.డి.యమ్.(FDM) యొక్క పరికరాలను ఏ విధంగా అన్వయించవచ్చునో మనం చూద్దాం. మీ సభ్యులు ఉన్న చోటనే వారిని ఉద్దేశపూర్వకంగా చేరుకోవడమే లక్ష్యం.

## వివాహం మరియు తల్లిదండ్రులుగా ఉండడం గురించిన తరగతులు

ఈ ప్రాంతంలో శిష్యత్వం ప్రారంభించడానికి అన్వయించబడే విధముగా ప్రతీ పుస్తకం నుండి త్రైమాసిక తరగతులను అందించడం ఒక మంచి విధానం. ఈ పునఃపునరావృతితో, సమస్యలు మరింత తీవ్రంగా మారకముందే వెంటనే సహాయం అవసరమయ్యే జంటలు కొత్త తరగతిలోకి ప్రవేశించవచ్చు.

నాయకుడు తన స్వంత జీవితంలో ఇప్పటికే ఈ పరికరాలతో తగినంత పరిచయం కలిగియుంటాడు, మరియు సూత్రాలను రూపొందించే వ్యక్తిగా కూడా ఉంటాడు. స్థలం ఐచ్చికం, అది సంఘం అయినా కావచ్చును లేదా గృహ ఏర్పాటు అయినా కావచ్చును. ఈ తరగతులు వివాహం యొక్క అన్ని వయస్సుల మరియు దశల వారికి, అంతే కాకుండా వివాహం ముందు కాబోయే జంటలకు గొప్పవిగా ఉంటాయి.

భార్యాభర్తలు జంటలు తరగతులలో పాలు పంచుకున్నప్పుడు, ఇతర జంటలతో పాటు వచ్చి శిష్యులనుగా తయారు చెయ్యగలిగేలా వివాహ మార్గదర్శకులుగా ఉండడానికి అర్హులైన వారిని దేవుడు లేవనెత్తునట్లు నాయకులు ప్రార్థన చెయ్యవలసిన అవసరం ఉంది. ఆలోచనలు చెప్పడం, మరియు వ్యక్తిగతంగా ఒకరితో ఒకరు శిష్యత్వం కలిగియుండడం వంటి అధికమైన లక్ష్యపూరిత సహాయం అవసరమయ్యే కొన్ని పరిస్థితులు ఎదురవ్వవచ్చు. ఇప్పటికి, ఇది మీ విశ్వాసుల గుంపుకు పరిచర్య చేయడానికి ఇది ఫలవంతమైన మరియు సమగ్రమైన మార్గముగా మారగలగే దర్శనమును మీరు పొందియున్నారని మేము ప్రార్థిస్తున్నాము. విశ్వాసులు ఎక్కువగా పాల్గొంటున్నందున, సంఘ శరీర నిర్మాణము కోసం పరిశుద్ధాత్మ వారికి అనుగ్రహించిన వరములను వారు కనుగొంటారు.

ఆయన పిల్లలుగా వారి పట్ల దేవుని చిత్తాన్ని మనుష్యులు అర్థం చేసుకున్నప్పుడు, పరిచర్య విస్తరిస్తుంది మరియు ఆయన శిష్యులుగా ఉండాలనే పిలుపుకు స్పందించే వారి మధ్య మీరు ఆనందాన్నీ మరియు విజయవంతమైన జీవితాన్నీ చూస్తారు. అనుసరణ ప్రక్రియ విధానములో భాగంగా, కొంతమంది వ్యక్తులు మరీ ఎక్కువ బాధ్యతను వహించే సాధారణ సమస్య పట్ల సున్నితంగా ఉండండి. ఇతరులను శిష్యులనుగా తయారు చెయ్యడానికి అభ్యాసం లేని నూతన వ్యక్తుల మీద దేవుని ఆత్మ యొక్క కదలిక కోసం చూడండి. వివాహం మరియు తల్లిదండ్రులుగా ఉండడం పరిచర్య కొనసాగుతూ ఉన్నప్పుడు, భార్యాభర్తల జంటల విషయంలో గతంలో మనసును నొప్పించిన అనేక బాధలు ప్రతిఘాతకంగా మారతాయని స్పష్టమవుతుంది. అయితే లక్ష్యం దాని నివారణే, మనుష్యులు పూర్తి సంక్షోభపు వైఖరిలో ఉన్నప్పుడు జోక్యం చేసుకోవడం కాదు. ఈ పరికరాలను ఉపయోగించడం సూచనల గదిలో దీర్ఘకాలిక ప్రతికూల విధానాలు మరియు వైఖరులను మిశ్రితం చెయ్యడం కంటే స్థిరమైన వివాహ శిష్యత్వం కోసమైన అవసరం వాస్తవంగా ఉంటుందని మిమ్ముల్ని ఒప్పిస్తుంది.

## సూచనలను చెప్పడం (కౌన్సెలింగ్)

ఆలోచనలు చెప్పడం అనేది వాక్యానుసారమైన మనం చేతి పుస్తకములు మరియు/లేదా పరికరలాను పరిచయం చెయ్యడానికి శ్రేష్టమైన అవకాశం. ఉదాహరణకు, ఒక భార్యాభర్తల జంట లోనికి వస్తుంది, మరియు భార్య ఎక్కువ కోపంగా ఉంటుంది లేదా భర్త మరొక ధ్యాస లేకుండగా పని చేసే వ్యక్తిలా ఉంటాడు అని స్పష్టంగా తెలుస్తుంది. ఒక వ్యక్తి సూచనలను చెప్పే వాని వద్దకు వచ్చినప్పుడు, వారి సమస్యలను పరిష్కరించడానికి కొంత వ్యక్తిగత పనిని చేయడానికి ఇష్టత కలిగి యుంటారు.

శిష్యత్వ-కేంద్రీకృత సూచనల ప్రక్రియలు సమస్య యొక్క ఆత్మీయ మూలాన్ని కూడా వెల్లడిస్తాయి. వారు ఏర్పరచుకున్న అజ్ఞానాన్ని మరియు పాపపు అలవాట్లను అవి బహిర్గతం చేస్తాయి. ఆనవాళ్ళను వెంబడించడం లేదా జ్ఞానం లేని శరీర తత్వాన్ని వింటూ

సమయాన్ని వృథా చేయడం ఎవరికీ సహాయం చేయదు. అనేక వివాహ సమస్యలకు మూలం దేవుని చిత్తం మరియు వివాహము కొరకైన మార్గాలు మరియు స్వార్థం గురించిన అజ్ఞానమే. తెలియకపోవడమే.

శిష్యత్వపు సలహాదారుని యొక్క పాత్ర ఎల్లప్పుడు అనుసరించవలసినవి:

1. రక్షణ, స్వస్థత మరియు ఉపదేశం కోసం వారిని ప్రభువైన యేసు వైపుకూ మరియు యేసు వాక్యం వైపుకూ నడిపించడం
2. ఒక వ్యక్తి జీవితంలో సమస్యలు ఎందుకు మరియు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవడంలో సహాయపడడం.
3. నీతితో నడుచుకోవడం బోధించడం మరియు దేవుడు వారికి ఇచ్చిన వాటి మీద మనసును నిలుపుతూ, అన్నీ దేవుని వాక్యం ప్రకారం చెయ్యడం.
4. అవసరమైన చోట క్షమాపణ మరియు సమాధానము కోసం వెదకడం
5. ప్రేమ, ప్రోత్సాహం, ఉపదేశం మరియు గద్దింపులను అందించండి.

మన చేతి పుస్తకములు సలహాదారుడు మరియు సలహాలను తీసుకొనువాడు ఇద్దరికీ ప్రయోజనకరంగా ఉంటాయి. వారు అర్థం చేసుకోడానికి సహాయం చెయ్యడంలో తగిన అదనపు అధ్యయానాలతోనూ, వారు నేర్చుకున్న వాటిని అర్థం చేసుకోవడంలో సహాయపడేందుకు వ్యక్తిగత అన్వయాలతో కూడిన దేవుని సత్యాన్ని బోధించడానికి ఒక విధానంలో అవి రూపొందించబడ్డాయి. నిజంగా మార్పు చెందాలని కోరుకునే వ్యక్తులు ప్రతి వారం పని చేయడానికి సమయాన్ని వెచ్చిస్తారు. జ్ఞాపకం ఉంచుకోండి, విధేయత చేత మనం చెయ్యవలసిన దానిని దేవుడు అద్భుతం చేత చేయడు. వారు తాము చెయ్యవలసిన పనిని చెయ్యకపోయిన యెడల, మీరు వారి కోసం ఏమి చేస్తారు? దేవుని వాక్యం, దేవుని చిత్తాన్ని అనుసరించాలనే వారి కోరికతో కలిపి పరివర్తనను తీసుకువస్తుంది.

తమకు అప్పగించబడిన పని చేయడానికి ఇష్టపడని వ్యక్తి ఫిర్యాదు చేయడం, ఇతరులకు తీర్పు తీర్చడం లేదా దేవుడు తమకు స్పష్టంగా చెప్పిన వాటిని తాము చెయ్యలేమని సాకులు చెప్పడం ద్వారా మీ సమయాన్ని వినియోగించుకోవాలనుకునే వ్యక్తి పరోక్షంగా దేవుణ్ణి ఎగతాళి చేస్తున్నాడు. దేవుడు అబద్ధికుడు కాదు, ఒకడు స్వతంత్రుడుగా ఉండడానికీ, మరియు వారి జీవితాలను క్రమంలో ఉంచడానికి ఆయన వాక్యము, పరిశుద్ధాత్మ మరియు విధేయత చూపే చిత్తము అవసరం. ఆ సత్యం మీద మీరు నిలువబడవలసిన అవసరం ఉంది.

> దేవోక్తి లేనియెడల జనులు కట్టులేక తిరుగుదురు, ధర్మశాస్త్రము ననుసరించువాడు ధన్యుడు (సామెతలు 29:18)

యాంప్లిఫైడ్ బైబిలు ఈ విధంగా చెపుతుంది.:

> దర్శనం (దేవుని యొక్క విమోచన ప్రత్యక్షత) లేని చోట, మనుష్యులు నశిస్తారు. అయితే దేవుని యొక్క ధర్మశాస్త్రము పాటించేవాడు (మనుష్యునితో సహా) - ధన్యుడు (సంతోషముగల, సౌభాగ్యవంతుడు మరియు ఆశించదగినవాడు) (సామెతలు 29:18).

ఇతరులకు సూచనలు ఇవ్వడానికీ మరియు శిష్యులనుగా తయారు చెయ్యడానికి సహాయం చేయడంలో శిష్యులను లేవనెత్తడం కోసం ప్రభువు నడిపింపు కోసం ప్రార్థన చెయ్యండి, దానిని వెదకండి. సలహాదారులు ఈ అంశం విషయంలో విస్తృతంగా తెలుసుకోవడానికి తప్పనిసరిగా శిష్యత్వ సాధనాలు మరియు దానిని సరిపడిన చేతి పుస్తకముల కంటే అధికమైన సిద్ధపాటు కలిగి ఉండాలి, ఉదాహరణకు ఆగ్రహం, కోపం లేదా సమాచార నైపుణ్యాలు మొదలైన అంశాలు. తరచుగా, వివాహం, పిల్లల పెంపకం లేదా క్షమించరానితనం వంటి వాటితో సహా జీవితంలోని ఇతర రంగాలలో కొన్ని నిర్దిష్ట సమస్యలు అజ్ఞానం యొక్క లక్షణాలుగా ఉంటాయి. ఒక సమస్యతో వ్యవహరించడం సరిగా పనిచేయని ఆత్మీయ జీవితానికి మూల కారణాలను పరిష్కరించదు. జ్ఞాపకం

ఉంచుకోండి, అనేక సమస్యలు అజ్ఞానం, తిరుగుబాటు లేదా ఆత్మీయ సమస్యల నుండి మొలకెత్తుతాయి. దేవుణ్ణి అనుసరించడానికి కోరుకొనేవారు మరియు దానిని గురించి నేర్చుకునే ప్రతి ఒక్కరికీ దేవుని వద్ద జవాబు ఉంది.

## మంచి కౌన్సెలింగ్ (సూచనలు చెప్పడం) ఈ విధంగా ఉంటుంది:

1. సమస్య యొక్క మూలాన్ని అర్థం చేసుకోండి: పాపం, ఇది అవిధేయత నుండి, దేవుని వాక్యంలోని కొన్ని భాగాల విషయంలో అజ్ఞానం (లేదా క్షమించరానితనం) నుండి వస్తుంది.

2. సమస్యల నుండి వచ్చే ఫలితాలను గుర్తించండి: పాపపు వైఖరులు, ప్రవర్తనలు, తప్పుడు ప్రవృత్తి, కోపం, భక్తిహీన అలవాట్లు, బలమైన బందకాలు, పేలవమైన సమాచారము, మరియు మొదలైనవి.

మంచి బైబిలు ఆధారిత చేతి పుస్తకములను ఉపయోగించడం దేవుని సూత్రాలను నిర్వచించడంలో మీకు సహాయం చేస్తుంది. సమస్య(ల) యొక్క మూలాన్ని పరిష్కరించడం మరియు సరైన ఆలోచన మరియు ప్రవర్తనపై హెచ్చరికలను అందించడం. (మరియు వాస్తవానికి, దీనిలో వివాహం మరియు తల్లిదండ్రులుగా ఉండడంలోని సమస్యలను కలిగి ఉంటుంది.) సూచనలను అందించే మీ పరిచర్యలో మీకు సహాయం చేయడానికి మా పరికరాలు ఏర్పాటు చేయబడ్డాయి. మీరు మరింత సమాచారాన్ని తెలుసుకోవడానికి మా రెండు వెబ్సైట్లను www.discipleshipworkbooks.com మరియు www.fdm.world సందర్శించవచ్చు:

## కుటుంబ పరిచర్యలు

శిశు-సమర్పణ కార్యక్రమంలో, మీరు బిడ్డను మరియు కుటుంబాన్ని ఆశీర్వదించమని దేవుణ్ణి అడుగుతున్నారు, అయితే ఇది కూడా బిడ్డను ప్రభువుకు అంకితం చేయాలనే ఉద్దేశ్యంతో తల్లిదండ్రులు చేసే బహిరంగ ప్రకటన (సామెతలు 22:6). ప్రభువు తన వాక్యంలో హెచ్చరించిన విధంగా బిడ్డను పెంచడం దీని ఆధార వాక్యం. సంఘంగా మనం, ఈ బహిరంగ సమర్పణను తీవ్రంగా పరిగణించాలి మరియు మనము ఆ విధంగా చేసినప్పుడు, చిన్న బిడ్డను పెంచడం గురించి బైబిలు హెచ్చరికలను అందించే ఒక ప్రణాళిక ఉంటుంది. మీరు మా చేతి పుస్తకముల నుండి నేర్చుకొంటూ ఉండగా, ఆదివారపు బడికి, సంఘానికి తీసుకురావడం లేదా కుటుంబంలో భక్తిని కలిగి యుండడం కంటే ఇది అధికంగా ఉంటుంది. తల్లిదండ్రులుగా ఉండడం సవాలుతో కూడుకున్నది, మరియు తల్లిదండ్రులు దంపతులుగా ప్రతీ దినము ప్రభువైన యేసులో నిలిచి యుండి, ఆయన చిత్తాన్ని నెరవేర్చకపోయినట్లయితే, వారు ఏ విధంగా విజయవంతులుగా ఉండగలరు?

మనము ఇంతకు ముందే చెప్పినట్లుగా, ప్రజలు వారి వృత్తుల కోసం శిక్షణ పొందుతారు, కొందరు అనేక సంవత్సరాలు, మరియు యజమాని ఉద్యోగికి అనేక బాధ్యతలను ఇవ్వడానికి ముందు సమయం మరియు అనుభవం కూడా అవసరం అవుతుంది. దేవుని వాక్యం బోధనతో నిండి ఉన్నప్పటికీ అనేకమంది తల్లిదండ్రులకు తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడంలో తగిన శిక్షణ లేదు. శిశువును సమర్పించడానికి ముందు, సంఘం నాయకులు తల్లిదండ్రులుగా ఉండడం గురించిన ఒక చిన్నగుంపు తరగతి గానీ లేదా వారిని తల్లిదండ్రులుగా ఉండడం తరగతి చేతి పుస్తకాన్ని వివరించడం ద్వారా వారిని తీసుకొని వెళ్ళాలి. కుటుంబంలో ప్రేమపూర్వక వాతావరణాన్ని సృష్టించడం గురించి తల్లిదండ్రులకు నేర్పించడం, వారి స్వంత పిల్లలను శిష్యులనుగా తయారుచెయ్యడం, ప్రార్థన సమయంతోపాటు సరైన క్రమశిక్షణ ప్రణాళికను కలిగి ఉండటమనేది పిల్లల అభివృద్ధికి చాలా ప్రాముఖ్యమైనది. నేటి పిల్లలలో అనేకమంది ఇంటిని విడిచి పెట్టినప్పుడు, వారు దేవుని మీద విశ్వాసం నుండి దూరంగా నడుస్తున్నారని గణాంకాలు చూపిస్తున్నాయి.

ఈ విభాగాలలో శిష్యత్వం యొక్క ఆశీర్వాదాలను మనుష్యులు అనుభవిస్తున్నప్పుడు, ఇతరులను శిష్యులనుగా తయారు చేయడంలో పునాది అవగాహననూ మరియు దర్శనమును కలుగ జేస్తుంది. ఈ బిడ్డ దేవునికి సమర్పించబడింది అని మీరు

వివరించినప్పుడు, నిజానికి అతడు/ఆమె వారి సంరక్షణలో ఉంచబడిన బహుమానము, అలాంటిబిడ్డలు ప్రభువు ఉపదేశం ప్రకారం పెంచబడాలి, వారు శిష్యులుగా చెయ్యబడవలసిన అవసరాన్ని కూడా చూస్తారు.

తిరిగి, తల్లిదండ్రులు తమకై తాము వ్యక్తిగత పరిశుద్ధతకు మాదిరిగా ఉండాలి లేదా తల్లిదండ్రులుగా ఉండడంలోని సూత్రాల అన్వయం అంత ప్రభావవంతంగా ఉండదు. శిష్యులనుగా తయారు చెయ్యడం అనేది వీడియో క్రమంలో ఉన్న పాఠాలు మరియు చేతి పుస్తకాలను వారికై వారు గమించేలా వారికి అందించడం కాదు, అయితే ప్రతి పాఠం తరువాత ఎవరైనా వారిని అనుసరించడం అవసరం. మనుష్యులకు సహాయం చేయకుండా ఉన్నప్పుడు, వారు తరచుగా తమ సమయ సమర్పణలో దూరమవుతారు మరియు బైబిలు సంబంధం కాని మూలాల నుండి సమాచారం ద్వారా కూడా వారు అడ్డగించబడతారు. అంతే కాకుండా అనుసరించవలసిన దశలు ఉన్నాయి మరియు తరచుగా స్థిరత్వం అనేది కష్టంగా

ఉంటుంది.

## యువజన పరిచర్యలు, మార్గదర్శకత్వం

ఒక యువజన కాపరి తరచుగా తాను కాపరిగా ఉన్న పిల్లల కుటుంబాల గురించి ముఖ్యమైన శ్రద్ధ కలిగి ఉంటాడు. సమస్యలను ఎదుర్కొంటున్న వారిని గుర్తించడానికి యువజన కాపరి మరియు కుటుంబాల కాపరి, అనుభవము కలిగిన కాపరరుల మధ్య సమాచారము కలిగివుండుట చాలా ముఖ్యం. తల్లిదండ్రులైన కాపరులు సమస్యలతో పోరాడుతున్న కుటుంబాలను చేరుకోవడానికి, ఇది వారి ప్రయత్నాలకు ఎంతో సహాయపడుతుంది. పౌలుగారు ఎఫెసు నాయకులతో ఇలా అన్నాడు.

> కావున దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి (అపొ.కా. 20:28).

అందుకే యువజన కాపరులకు మరియు సహాయకులకు, వ్యక్తిగత శిష్యత్వంలోను, పిల్లలను పెంచేవిషయము కోసం దేవుని ప్రణాళికలకై, ఈరెండింటిలోనూ శిక్షణ ఇవ్వడం చాల ముఖ్యం. సమస్యలను గుర్తించడం మరియు బైబిలు పరిష్కారాలను అందించడం లేదా ఈ విభాగంలో వారిని శిష్యులనుగా చేయగల వ్యక్తులకు, వారి తల్లిదండ్రులకు సూచినలిచ్చుట ద్వారా సమర్థవంతంగా పరిచర్య చేయడానికి యువజన కాపరులకు ఈ శిక్షణ అవసరం.

తల్లిదండ్రులు తమ పిల్లలతో వ్యవహరించే విదానము కోసం, లేదా సూచనల కోసం యువజన కాపరితో మాట్లాడడం లేదా వారిని కలవడం సర్వసాధారణం. ఒక యువజన కాపరి తరచుగా ఆయవ్వనస్తులు ప్రభువుతోనూ మరియు తన తల్లిదండ్రులతోనూ కూడా చక్కటి సంబందముకలిగి యుండేలా చూసేందుకు సహాయం చేసే అవకాశాన్ని కలిగి ఉంటాడు. సంఘమునకు మాత్రమే కాకుండా దేవునికి ప్రాతినిధ్యం వహిస్తున్న యవజన కాపరికి అనుభవం కల్గిన కాపరి తర్ఫీదు ఇవ్వవలసిన అవసరం కూడా ఉంది. సహాయం కోరుతున్న యువతకు మరియు వారి తల్లిదండ్రులకు వారు సరైన సూచనలను ఇస్తున్నారా, లేదా అనేవిషయాన్ని మీరు నిర్ధారించుకోవాలి. శిష్యత్వ ప్రక్రియ ఒక సంఘములోని నాయకత్వంనకూ మరియు విశ్వాసుల మధ్య ఆత్మీయసంబంధం ఐక్యపరచే వ్యవస్థను ఏ విధంగా సృష్టిస్తుందో మీరు చూడగలరా? ఈ విధంగా తన పిల్లలు క్షేమాభివృద్ధిని కలిగియుండాలని దేవుడు ఉద్దేశించాడు.

సమాజములో కేవలం తండ్రి లేదా తల్లి మాత్రమే ఉన్న కుటుంబాలు అనేకం ఉన్నాయి, అంతే కాకుండా క్రైస్తవేతర తల్లిదండ్రులను కలిగి ఉన్న అనేకమంది యువకులు కూడా ఉన్నారు. ఈ పిల్లలకు పరిచర్య చేయడం అనేది యువత మార్గనిర్దేశం చేసే పరిచర్యకు ఆధారం మరియు ప్రాథమిక లక్ష్యం. ఒక తండ్రి లేక ఒక తల్లి లేకుండా లేదా కుటుంబంలో ఎటుంటి క్రైస్తవ ప్రభావం లేకుండా విచ్చిన్నమైన సంబంధంతో ఉన్న ఒక బిడ్డతో క్రీస్తు ప్రేమను పంచుకోవడానికి ఇది ఒక గొప్ప మార్గము (యాకోబు 1:27). ఈ పిల్లలను చేరుకోవడానికి ఆత్మీయ వరాలు మరియు వారిని చేరుకోవాలనే హృదయంతో యువతకు-మార్గదర్శకత్వపు

సమన్వయకర్తను లేవనెత్తడం కోసం ప్రభువు యొక్క నడిపింపును వెదకండి, దాని కోసం ప్రార్థన చెయ్యండి. ఈ పరిచర్యను స్థిరపరచడానికి ఒక మార్గదర్శి కోసం మన వెబ్సైట్ www.fdm. world ని సందర్శించండి.

## పురుషులు లేదా స్త్రీల పరిచర్య

> అయితే నీవు హిత బోధకనుకూలమైన సంగతులను బోధించుము. ఏలాగనగా వృద్ధులు మితానుభవము గలవారును, మాన్యులును, స్వస్థబుద్ధి గలవారును, విశ్వాస ప్రేమ సహనములయందు లోపము లేనివారునై యుండవలెననియు,ఆలాగుననే వృద్ధ స్త్రీలు కొండెకత్తెలును, మిగుల మద్యపానాసక్తులునై యుండక, ప్రవర్తనయందు భయభక్తులుగలవారై యుండవలెననియు, దేవుని వాక్యము దూషింపబడకుండునట్లు, యౌవన స్త్రీలు తమ భర్తలకు లోబడియుండి తమ భర్తలను శిశువులను ప్రేమించు వారును స్వస్థబుద్ధిగలవారును పవిత్రులును ఇంట ఉండి పనిచేసికొనువారును మంచివారునై యుండవలెనని బుద్ధిచెప్పుచు, మంచి ఉపదేశము చేయువారునై యుండవలెననియు బోధించుము. అటువలెనే స్వస్థబుద్ధి గలవారై యుండవలెనని యౌవన పురుషులను హెచ్చరించుము. పరపక్షమందుండువాడు మనలను గూర్చి చెడుమాట యేదియు చెప్పనేరక సిగ్గుపడునట్లు అన్నిటియందు నిన్ను నీవే సత్కార్యముల విషయమై మాదిరిగా కనుపరచుకొనుము. నీ ఉపదేశము మోసములేనిదిగాను మాన్యమైనదిగాను నిరాక్షేపమైన హితవాక్యముతో కూడినదిగాను ఉండవలెను (తీతు 2:1-8).

ఈలేఖనము సంఘములోని స్త్రీల పురుషులు పరిచర్యకు గొప్ప దర్శనమును అందిస్తున్నది. ఇది పరిణతి చెందిన క్రైస్తవ పురుషులు మరియు స్త్రీల పని. వీరు యువకులైన వారికీ మరియు తక్కువ ఆత్మీయ పరిణతి కలిగిన విశ్వాసులకు నీతితో నడుచుకోవడానికి, మరియు దేవుడు తన వాక్యంలో ఉన్న ఉపదేశం ప్రకారం వారికి అనుగ్రహించిన వాటిమీద శ్రద్ధ వహించాలని బోధిస్తున్నారు. జీవిత భాగస్వామిగానూ మరియు తల్లిదండ్రులుగానూ కుటుంబం పట్ల శ్రద్ధ కనుపరచునట్లు వారికి బోధించడమే ప్రాధాన్యత అనేది చాలా స్పష్టం. పురుషుల మరియు స్త్రీల మధ్య పరిచర్యలతో సహా సంఘములోని అన్ని పరిచర్యలలో బోధించబడుతున్న వాటికి ప్రాధాన్యతలను ఏర్పాటు చేయడం అనుభవజ్ఞులైన కాపరి యొక్క బాధ్యత!

# శిష్యరికపు పనిని ప్రారంభించడము

**ప్రార్థించండి**. మనం మన శరీరానికి వ్యతిరేకంగా పోరాడడం మాత్రమే కాకుండా ప్రధానులతోనూ మరియు అంధకార సంబంధమైన అధికారులతోను మరియు ఆకాశమందున్న దురాత్మ శక్తులకు వ్యతిరేకంగా కూడా పోరాడుచున్నాము అని బైబిలు చెపుతుంది. శిష్యత్వంలోని ఈ విభాగాలలో సాతానుడు మనుష్యులకు అంధత్వం, ఆటంకం మరియు గందరగోళాన్ని కలిగిస్తున్నాడు. మన సంఘాలు, మరియు కుటుంబాలలో దేవుని సత్యం విజయం పొందాలనీ, మరియు అనేక మంది శిష్యులను లేవనెత్తబడాలని ప్రార్థించండి.

**నాయకులకు తగిన తర్ఫీదును ఇవ్వండి**. కాపరులకు మరియు నాయకులకు శిక్షణ, ఇది మీతోనే ప్రారంభమవుతుంది. మీ సంఘములో శిష్యత్వం కోసం ఒక దర్శనమును మరియు వ్యూహాన్ని( ప్రణాళికను) రూపొందించండి. దేవుని సంబంధపరమైన ప్రాధాన్యతా క్రమం గురించిన ఉపదేశం, నిజమైన శిష్యత్వం గురించిన అవగాహనతోపాటు, అది ఎవరి కోసమో వారిని ఉద్దేశపూర్వకంగా శిష్యత్వం కోసం క్రీస్తు యొక్క మాదిరిని అంగీకరించడం మొదలైనవి అన్నీ మంచి శిష్యత్వపు ప్రణాళికలో భాగమే. క్రీస్తులో నిలిచివుండడం గురించి వారికి బోధించండి. రక్షించబడిన తరువాత అత్యంత ప్రాధాన్యతగల అంశమేమిటంటే, క్రైస్తవ విశ్వాసం యొక్క ప్రాముఖ్యమైన పునాది సత్యాలను బోధించడం. తరువాత వివాహం బందముపట్ల శ్రద్ధ వహించడం, మరియు మంచి తల్లిదండ్రులుగా ఉండడం, ఇవన్నీ దేవునికి స్పష్టమైన ప్రాధాన్యతలు. జ్ఞాపకం ఉంచుకోండి, నాయకుని కుటుంబం క్రమంలో లేనప్పుడు, వారి పరిచర్య బలహీనంగా ఉంటుంది అని 1 తిమోతి 3:4-5 వచన భాగం చెపుతుంది.

**పరిచర్యను పర్యవేక్షించడానికి ఒక కాపరి లేదా సాధారణ పరిచారకుడుని నియమించండి**. ప్రతి విశ్వాసికి శిష్యత్వం అనేది దేవుని చిత్తం అయితే, అనేక సందర్భాలలో, ఇది ఒక కొత్త భావనగాకన్పిస్తున్నది. సంఘం యొక్క ప్రాధాన్యతలను స్థిరపరచడం కోసమైన దర్శనాన్ని కాపరి బోధించడం, మరియు సంఘాన్ని ఈవిషయమై హెచ్చరించడం ద్వారనే శిష్యరికము కలుగుతుంది. శిష్యులనుగా తయారు చెయ్యడం గురించిన ప్రాముఖ్యతను తెలియజేయస్తూ మరియు ఒక వ్యూహం అమలు పరచాలి.

**మా చేతి పుస్తకములను వినియోగించాలని మేము అధికంగా సిఫారసు చేస్తున్నాము:** క్రైస్తవ పునాది సత్యాలు: శిష్యుని కోసం ఒక బలమైన పునాది, వివాహం అనేది పరిచర్య క్రమం, మరియు తల్లిదండ్రులుగా ఉండడం ఒక పరిచర్య క్రమం. ఇవన్ని ఎలెక్ట్రానిక్ అనువాద ప్రతులు www.discipleshipworkbooks.com లో ఉచితం లేదా ముద్రణ అనువాదములు www.fdm.world లో అందుబాటులో ఉన్నాయి.

# కార్యాచరణ కోసం పిలుపు

ఇతరులను శిష్యులుగా చేయడం గొప్ప ఆశీర్వాదం; దేవుని శక్తి ఒక మనిషిని మారుస్తున్నదాన్ని ప్రత్యక్షంగా చూడటం, అలాగే దేవుడు కుటుంబాలను స్వస్థపరచి బలపరుస్తున్నాడని చూడటం ఒక మహా ఆనందం.

> ఆయన శిరస్సయి యున్నాడు, ఆయన నుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పని చేయుచుండగా ప్రతి కీలువలన గలిగిన బలముచేత అతుకబడి, ప్రేమ యందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగ జేసికొనుచున్నది (ఎఫెసీ 4:16).

ఇది మీకు అర్థం అయ్యిందా? "ప్రతి భాగం దాని వంతు పనిని పంచుకొంటుంది," కాబట్టి మనం ప్రతి ఒక్కరూ ఈ పిలుపును అంగీకరించాలి మరియు మన వంతు పని చెయ్యాలి. ఇది విధేయత ఆశీర్వాదాన్ని తీసుకొని వస్తుంది అనే వాగ్దానం. మరియు ప్రతి విశ్వాసి ఆశీర్వదించబడాలని కోరుకుంటాడు. మరొక వ్యక్తిని మార్పు చెయ్యడంలో దేవుని శక్తికి మనం సాక్షులుగా ఉండడానికీ మరియు దేవుడు కుటుంబాలను స్వస్థపరచడం మరియు బలపరచడానికీ ఇతరులను శిష్యులుగా తయారు చెయ్యడం ఒక గొప్ప ఆశీర్వాదం.

బలమైన కుటుంబాలు అత్యంత కీలకమైనవి. దేవుడు సృష్టించిన మొదటి వ్యవస్థ కుటుంబం అని బైబిలులోని మొదటి రెండు అధ్యాయాలలో మనం కనుగొంటాము. పాత నిబంధన మరియు కొత్త నిబంధనలు రెండూ కుటుంబ వృత్తాంతాలతోనే ప్రారంభమయినవి. ఇశ్రాయేలు దేశం ఒక కుటుంబం నుండి వృద్ధి చెందింది. నిజానికి, ప్రేమ గురించిన మొదటి ప్రస్తావన ఆది 22:2లో కనుగొనబడింది, అక్కడ తన కుమారుని మీద అబ్రాహాము యొక్క ప్రేమను గురించి మనం నేర్చుకొంటాము. ద్వి తీ 6:1-9 లో, ఒక దేశంగా ఇశ్రాయేలు జాతి మనుగడ కోసం తల్లిదండ్రులు శిష్యులను తయారు చెయ్యడం, తమ పిల్లలకు తర్ఫీదునివ్వటము. దేవుని ఆదేశాల ప్రకారం వారిని పెంచడం చాలా ఆవశ్యకం అని దేవుడు స్పష్టం చేశాడు. మన రక్షకుడు ఒక కుటుంబం ద్వారా ఈ లోకములోనికి వచ్చాడు మరియు వివాహాములో తన మొదటి అద్భుతాన్ని చేశాడు యోహాను 2: 1-11.

వివాహం యొక్క పవిత్రత ఎఫెసీ 5:25 లో వివరించబడింది, దేవుడు త్యాగపూరితంగా తన సంఘాన్ని ప్రేమించిన విధముగానే భర్తకూడా తన భార్యను ప్రేమించాలని హెచ్చరిస్తున్నాడు. 22వ వచనంలో, దాని ప్రతిగా దేవుడు తన పరిశుద్ధుల నుండి కోరుతున్న దానిని లోకానికి చూపించడం కోసం భార్యలు వారి భర్తలను అంగీకరించి, ఘనపరచడానికీ మరియు లోబడడానికి దేవుడు వారిని పిలుస్తున్నాడు. కుటుంబం అనే వ్యవస్థకు దేవుడు ఇస్తున్న ప్రాముఖ్యతను చూపించే కొన్ని ఉదాహరణలలో ఇవి ఉన్నాయి. మరియు కుటుంబం దేవునికి ప్రాధాన్యత గలిగినట్లయితే, అది సంఘానికి కూడా ప్రాధాన్యతతోకూడిన అంశమవ్వాలి.

గతించిన అనేక సంవత్సరాలుగా, సంఘాలు కేవలం "ఆదివారం పాఠశాల" కలిగి ఉండటం మరియు గుంపులు మరియు కార్యకలాపాలను అభివృద్ధి చేయడానికి యువత కాపరులను నియమించడం ద్వారా పిల్లలు మరియు యువత మధ్య పరిచర్యలో వృద్ధి చెందాయి. సంఘాలు యువతను ప్రాధాన్యతగా చేశాయని స్పష్టంగా ఉంది. అయితే, అటువంటి పిల్లల యొక్క కుటుంబాలను సిద్దపరచే వివాహాలకూ, తల్లిదండ్రులకూ బోధించడం మరియు వారిని సుసంపన్నం చేయడం వైపు ప్రత్యేకంగా దృష్టి పెట్టడంలో అనేక మంది చాలా తక్కువ ప్రయత్నాలు చేసారు. యువత మీద మనం లక్ష్యం ఉంచిన విధంగానే భర్తలు, భార్యలు మరియు తల్లిదండ్రులుగా ఉండడం మీద మనం గమనాన్ని నిలిపినప్పుడు కుటుంబాలలోనూ మరియు సంఘం శరీరంలో నిజమైన మార్పును మనం చూస్తాము. వారి స్వంత జీవితాలలో క్రీస్తును ప్రతిబింబించే తల్లిదండ్రుల చేత బైబిలు సూత్రాల ప్రకారం పెంచబడిన పిల్లలు వారు ఇంటిని విడిచిపెట్టిన తరువాత క్రీస్తు కోసం జీవించగల అవకాశం ఉందని గణాంకాలు చూపిస్తున్నాయి.

ఇప్పటివరకు వ్రాయబడిన ఉత్తమ వివాహ సంబంధమైన మరియు తల్లిదండ్రులుగా ఉండడం సంబంధమైన శ్రేష్టమైన కరదీపిక బైబిలు గ్రంథం. అయితే ఉపదేశం గ్రంథం అంతటా విస్తరించి ఉంది. మనము అధ్యయనం మరియు ఉపదేశం కోసం ఒక నిర్దిష్ట

అంశంపై దృష్టిని కేంద్రీకరిస్తున్నప్పుడు, చేతి పుస్తకములను కలిగి ఉండటం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. సూత్రాలు, ఆజ్ఞలు మరియు కొన్ని నడిపించబడే ప్రశ్నల నిర్వహణ సంఘములోని వ్యక్తులను శిష్యులనుగా చేసే ప్రక్రియకు గొప్ప విజయాన్ని తీసుకురాగలదు. ఈ సాధనాలతో సంసిద్ధపరచబడిన క్రైస్తవులు మరియు వాటిని స్వంత జీవితంలో వినియోగించుకొనేలా కొంత సమయాన్ని కలిగియున్నవారు, వివాహం మరియు తల్లిదండ్రులుగా ఉండడంద్వారా దేవుని పని చెయ్యడంలో సహాయం చేస్తూ, ఇతరులను శిష్యులుగా తయారు చెయ్యడానికి ముందుకు కొనసాగవచ్చు. కుటుంబాలు క్షేమాభివృద్ధి చెందడం మరియు దేవుణ్ణి మహిమపరచడం ఈ విధంగా మనం చూస్తాము. అనేక క్రైస్తవ కుటుంబాల యొక్క నాశన దిశను మనం నిజంగా మార్పు చెయ్యాలని మనం నిజంగా కోరుకున్నట్లయితే సంఘానికి స్పష్టమైన ప్రాధాన్యతలతో కూడిన శిష్యత్వం యొక్క తాజా దర్శనము మనకు అవసరం.

మంచి స్థిరమైన మనస్సుతో ఈ ప్రశ్నలను మిమ్మల్ని మీరే ప్రశ్నించుకొనండి:

- శిష్యునిగా ఉండడం అంటే ఏమిటి లేదా శిష్యునిగా మారడం గురించి ఏమి చెయ్యాలి అనే దాని గురించి అనేక మంది క్రైస్తవులు ఎందుకు అర్థం చేసుకోవడం లేదు?
- అనేకమంది క్రైస్తవులు రక్షణతో పాటుగా స్వీకరించే అతి ప్రాముఖ్యమైన ఆధిక్యతనూ, ప్రభువైన యేసుతో అనుదినం అధ్యయనంలోనూ మరియు ప్రార్థనలోనూ (ధ్యానం) ఉండే అవకాశాన్ని కలిగియుండడానికి ఎందుకు ఆశ చూపించరు?
- ప్రతి దినం క్రీస్తులో నిలిచి ఉండడం అనేది ఆయనకు విధేయత చూపే శక్తిని మనం పొందుకొనే చోటు అనే విషయంలో అనేకమంది క్రైస్తవులు ఎందుకు అజ్ఞానంగా ఉంటున్నారు?
- అనేక క్రైస్తవ కుటుంబాలు ఎందుకు బాధించబడుతున్నాయి మరియు ఇబ్బందులలో ఉన్నాయి? ఆరోగ్యకరమైన కుటుంబాన్ని నిర్దేశించే ప్రమాణాలను సంఘం తక్కువ చేసిందా?
- అనేకమంది క్రైస్తవులు ప్రతి దినం క్రీస్తులో నిలిచి యుండడం యెరుగకుండా మరియు వారి కుటుంబాలు దేవుని చిత్తానికి వేరుగా ఉంటూ విఫలమవుతున్నప్పుడు సంఘం విజయవంతం అవుతుందా?
- సంఘంలో ఎక్కువ శాతం మంది ప్రజలు శిష్యునిగా, భర్తగా, భార్యగా మరియు తల్లితండ్రులుగా దేవుని నిర్మాణాన్ని గురించీ మరియు హెచ్చరికలను గురించి అజ్ఞానంగా ఉన్నప్పుడు సంఘం విజయవంతం అవుతుందా?
- మారుమనసు అనేది పరిశుద్ధాత్మ యొక్క కార్యం, మరియు మనలో భాగం అయిన శిష్యత్వం అనేది తన ప్రజలకు క్షేమాభివృద్ధిని కలిగించడం కోసం అది దేవుని ప్రణాళిక అని సంఘాలు గుర్తిస్తున్నాయా?
- సంఘం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఆత్మీయ వృద్ధి, అనగా శిష్యత్వమును నేర్పించటమేనా?

సౌవార్తీకరణ యొక్క లక్ష్యం యేసు క్రీస్తులో రక్షణ అని మనమందరం అంగీకరిస్తాము. మరియు ఇది "క్రీస్తునందు నిలిచియుండుట'' (యోహాను 15:1-8) అని లేఖనాలు పిలిచే జీవితపు ఆరంభం మాత్రమే అని మనమందరం అంగీకరిస్తాము. ఇది క్రీస్తు యేసుని యొక్క శిష్యుని జీవన విధానం, అయితే సువార్త వ్యాప్తికి మానవ ప్రయత్నం అవసరం అయిన విధముగా, క్రైస్తవ ఎదుగుదల ప్రక్రియ కూడా అంతే అవసరం. ఇక్కడే శిష్యులనుగా చేయడం అవసరం అవుతుంది మరియు ఇది ఆయన గొప్ప ఆజ్ఞలో ప్రభువైన యేసు మనకు అనుగ్రహించిన బాధ్యత. శిష్యత్వం అనేది ఒక లక్ష్యంతో కూడిన ప్రక్రియ. యేసు క్రీస్తుతో సన్నిహితమైన, నిలిచియుండే సంబంధంలోకి ప్రవేశించడానికీ, ఆత్మీయ పరిపక్వతలో ఎదగడానికీ మరియు దేవుడు తన వాక్యంలో మనకు ఇచ్చిన సంగతులను సంరక్షించడం నేర్చుకోడానికి ఒకరినొకరు ప్రోత్సహించుచున్న విశ్వాసుల మధ్య ఉన్న ఒక వ్యక్తిగత సంబంధం. ఇందులో సిద్ధాంతం, ఉపదేశం, ప్రార్థన, ప్రోత్సాహం, జవాబుదారీతనం, గద్దింపు, దిద్దుబాటు, సమయం మరియు సమర్పణ ఉంటాయి. సువార్తను వ్యాప్తి చేయాలనీ, శిష్యులను తయారు చెయ్యాలని ప్రభువైన యేసు మనలను అడుగుతున్నాడు. క్రైస్తవులు క్రీస్తులో నిలిచి ఉంటూ మరియు ఆయన చిత్తానికి విధేయతలో దేవుని వాక్యాన్ని అనుసరిస్తున్నప్పుడు అత్యంత శక్తివంతమైన మరియు ప్రభావవంతమైన సౌవార్తీకరణ జరుగుతుంది. అప్పుడే చీకటి లోకం, నశించిపోతున్న లోకానికి

నిజమైన మరియు సజీవుడైన దేవుణ్ణి మన జీవితాలు ప్రతిబింబిస్తాయి మరియు దేవుణ్ణి మహిమ పరుస్తాయి. శిష్యత్వానికి సంబంధించిన ఈ సమాచారం ఒక సంఘముగా మిమ్మలను ప్రేరేపించాలని, నూతనమైన కొత్త లేదా పునరుద్ధరించబడిన దర్శనమును తీసుకురావాలని ప్రార్థన చేస్తున్నాను. ఇతరులతో పాటుగా ఉంటూ, బోధించడానికి, ప్రోత్సహించడానికి, యేసులోనూ, యేసు వాక్యంలోనూ నిలిచియుండే జీవితాన్ని మాదిరిగా చూపించడానికి ఇష్టత చూపించే అనేకులైన శిష్యులను ప్రభువు లేవనెత్తునట్లు ప్రార్థన చేస్తున్నాను.

ఈ సమాచారం మిమ్మల్ని ఆశీర్వదించి మరియు మిమ్మలను ప్రోత్సహించిందని నేను ప్రార్థిస్తున్నాను. మీ సంఘములో కొనసాగుతూ ఉండే శిష్యత్వపు పరిచర్యను స్థాపించడంలో మీకు మేము సహాయం చేయగగలుగునట్లు దయచేసి మాకు తెలియజేయండి. మన పరికరాలు ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించబడుతున్నాయి మరియు ప్రస్తుతం మా వద్ద వాటిలో స్పానిష్, రష్యన్, తెలుగు మరియు చైనీస్ భాషలలోకి అనువదించబడ్డాయి. మా చేతి పుస్తకాలలో ఉన్న సత్యాలతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలను దేవుడు ఆశీర్వదిస్తున్నాడు మరియు శిష్యత్వ నమూనాను ఏకీకృతం చేయడంతో సమావేశాలు నిర్వహించడంలోనూ, సంఘములు ప్రారంభించడంలో సహాయం చేయడం ద్వారానూ మేము నిరంతరం కొత్త దేశాలకు చేరుకుంటున్నాము.

# రచయితను గురించి

ఇతడు ఒక అవివేకి, డైస్లెక్సియా అనే వ్యాధితో బాధపడుతుండిన ఒక విద్యార్థి. థర్డ్ క్లాస్ శ్రేణిలో పాస్ అయిన ఉన్నత పాఠశాల గ్రాడ్యుయేట్, అంతేగాదు, అమాయకుడైన భర్త మరియు వేధించే తండ్రి అని పాస్టర్ క్రెయిగ్ కాస్టర్‌ను అందరూ వర్ణించేవారు.  కానీ దేవుడు ఇతని జీవితంలో ఒక ప్రత్యేక సమయంలో, అతని కోసం వేరే ప్రణాళికను కలిగి ఉన్నాడు. క్రెయిగ్‌కు బహిరంగంగా మాట్లాడాలనే భయం ఉన్నప్పటికీ, దేవుడు 1994లో అతనిని పూర్తికాలను రచించే పరిచర్యకు పిలిచాడు. అతను ఏవిదమైన అధికారిక విద్యను గానీ, లేదా సెమినరీ డిగ్రీలేవి లేకుండా విశ్వాసంతో పరిచర్యలో అడుగుపెట్టాడు. అతను 1995లో ప్రభువుచేత నియమించబడి అప్పటి నుండి నాలుగు (సీరీస్) పుస్తకాలను వ్రాశాడు; అనేకమంది మనుష్యులను శిష్యులనుగా, కౌన్సెలింగ్ ద్వారా వందలు వందలుగా లెక్కలేనంత మందిని క్రీస్తు వైపు నడిపించారు. అన్నీ భగవంతుని దయ మరియు శక్తితో అమెరికా అంతట, మరియు అంతర్జాతీయంగా వివాహమును గూర్చిన మరియు పిల్లలను పెంచే దైవిక విదానమును గురించి సెమినార్లు, పురుషుల రిట్రీటులు, మరియు పాస్టర్ల సమావేశాల ద్వారా వేలాది మందికి బోధించారు.

1979 సంవత్సరములో క్రెయిగ్గారు తన జీవితాన్ని యేసుకు అంకితము చేసినప్పటికీ, అతను ప్రతిరోజూ యేసుతో, ఆయన వాక్యంతో గడపటం ద్వారానే అతనిలో పరివర్తన మొదలైంది, ఆరీతిలోనే మనలోని ప్రతి ఒక్కరితో యేసుతో సన్నిహిత సంబంధాన్ని కోరుకుంటున్నాడని అతను నిజంగా నమ్ముతాడు, అతని జీవితం నిత్యత్వము కొరకు మార్చబడినది. అతడు ప్రభువుతో ఇటువంటి సంబంధాన్ని అనుభవిస్తూ పూర్తిగా ఆయనను అనుసరిస్తూ క్రీస్తుపై ఆధారపడి జీవిస్తూ పరిచర్యను కొనసాగిస్తున్నాడు,

**ప్రోత్సహము:** దేవుడు మీ జీవితంలోకూడా పని చేయగలడని మీరు విశ్వసించటానికి మీరు కష్టపడుతున్నట్లయితే, పాస్టర్ క్రెయిగ్ గారి జీవితకథ ద్వారా ప్రోత్సాహమును పొందండి. మీజీవితంలోని గత పాపాలు, మీఅభ్యాస వైపల్యాలు, బోధనాభయం లేదా మాట్లాడే భయం లేక విద్య లేకపోవడం, ఇలాంటివి మీజీవితంలో దేవుని పిలుపుకు విధేయత చూపకుండా మిమ్మల్ని ఆపలేవు. దేవుడు మిమ్మల్ని తన శిష్యునిగా చేయాలని కోరుకుంటున్నాడు. మరియు మీరు వివాహితులయితే, లేదా పిల్లలను కలిగి ఉన్నట్లయితే, ఆయన మిమ్మలను గౌరవప్రదమైన జీవిత భాగస్వామిగా మరియు మంచి తల్లితండ్రులుగా తయారు చేయాలనుకుంటున్నారు. ఆయన దయ అద్భుతమైనది అపరిమితమైనది. ఆయన నిన్ను ప్రేమిస్తున్నాడు, మరియు మీ ద్వారా మహిమపరచబడాలని కోరుకుంటున్నాడు.

**మీకు దేవుని వాగ్దానం**

ఆయన సమృద్ధి వాగ్దానాలు మరియు ఏర్పాటులకై దేవునికి ధన్యవాదాలు. ''యేసుక్రీస్తు దాసుడు మరియు అపొస్తలుడైన సైమన్ పీటర్'' మాటల నుండి ఆయన వాగ్దానాలను ధ్యానించండి.

యేసుక్రీస్తు దాసుడును అపొస్తలుడునైన సీమోను పేతురు, మన దేవునియొక్కయు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్కయు నీతినిబట్టి, మావలెనే అమూల్యమైన విశ్వాసము పొందినవారికి శుభమని చెప్పి వ్రాయునది. తన మహిమనుబట్టియు, గుణాతిశయమునుబట్టియు, మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞానమూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసినవాటినన్నిటిని మనకు దయచేయుచున్నందున, దేవునిగూర్చినట్టియు మన ప్రభువైన యేసునుగూర్చినట్టియునైన అనుభవజ్ఞానమువలన మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక.
ఆ మహిమ గుణాతిశయములనుబట్టి ఆయన మనకు అమూల్య ములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించి యున్నాడు. దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను. ఆ హేతువుచేతనే మీమట్టుకు మీరు పూర్ణజాగ్రత్తగలవారై, మీ విశ్వాసమునందు సద్గుణ మును,సద్గుణమునందు జ్ఞానమును, జ్ఞానమునందు ఆశానిగ్ర హమును, ఆశానిగ్రహమునందు సహనమును, సహనము నందు భక్తిని,
భక్తియందు సహోదరప్రేమను, సహోదర ప్రేమయందు దయను అమర్చుకొనుడి. ఇవి మీకు కలిగి విస్తరించినయెడల అవి మన ప్రభువైన యేసుక్రీస్తునుగూర్చిన అనుభవజ్ఞానవిషయములో మిమ్మును సోమరులైనను నిష్ఫలు లైనను కాకుండ చేయును గాక. (2 పేతురు 1:1—8)

# కుటుంబ శిష్యత్వ పరిచర్య గురించి

కుటుంబ శిష్యత్వ పరిచర్య (ఫామిలీ డిసైప్లిషిప్ మినిస్ట్రీస్ FDM), స్థాపకుడు మరియు డైరెక్టర్ పాస్టర్ క్రెయిగ్ కాస్టర్ 1994లో స్థాపించబడిన లాభాపేక్షలేని పరిచర్య, కుటుంబాలకు పరిచర్య చేయడానికి క్రీస్తు సంఘమనే శరీరానికి మద్దతు నిచ్చి, విద్యను నేర్పించి అవసరమైన శిక్షణ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, FDM వ్యక్తిగత అధ్యయన పుస్తకాలను, చిన్న సమూహాలకొరకు, గృహ-సముదాయ అధ్యయనం కొరకు మరియు ఒకరి నుండి మరొకరికి, శిష్యరికపు బోధల కోసం వర్క్‌బుక్‌లు, సపోర్టింగ్ వీడియోలు మరియు ఆన్‌లైన్ మెటీరియల్‌లను అందిస్తుంది. వీటిద్వారా వాక్యానుసారమైన వివాహ జీవితము, పేరెంటింగ్, టీనేజ్ యవ్వనస్తులను అర్థం చేసుకోవడం మరియు సంఘాలలో శిష్యరికపు సెమినార్‌లను ప్రణాళికలు చేసి నిర్వహిస్తారు.

కుటుంబ శిష్యత్వ పరిచర్య (FDM) లక్ష్యం ఏమిటంటే, క్రైస్తవ సంఘ నాయకులను శిష్యరికం కోసం కొన్ని లక్ష్యాలను అభివృద్ధి చేసుకొంటూ వారి సంఘ కుటుంబాలకు పరిచర్య చేయడంలోను వారికి సహాయం చేయడానికి బైబిల్‌పరంగా దృఢమైన వర్క్‌బుక్‌లను అందించడానికి వారిని ప్రోత్సహించడం, శిక్షణను ఇచ్చి వారిని ప్రభువుకొరకు సన్నద్ధం చేయడం. 1995 నుండి, వేలాది మంది వ్యక్తులు వివాహజీవితము, వారి సంతానాన్ని వాక్యానుసారంగ పెంచుట అనే తరగతులను పూర్తి చేసారు.అంతేకాక అమెరికా మరియు దేశాలలో ఉన్న వందలాది చర్చిలు FDM మెటీరియల్‌లను ఉపయోగించి వారి సమావేశాలను బలపరచుకొంటూ బలమైన సేవలు జరుగుచున్నాయి. వారు FDM.world అనే వెబ్ సైట్లో ఉన్న ఉచిత ఆన్‌లైన్ వనరుల ద్వారా అనేక కుటుంబాలకు సహాయం చేస్తున్నారు.

FDM పరిచర్య రష్యా, ఉక్రెయిన్, క్యూబా, మెక్సికో, ఆఫ్రికా, సింగపూర్, జపాన్ మరియు చైనా వంటి దేశాలలో అంతర్జాతీయంగా చురుకుగా పరిచర్య జరిగిస్తున్నారు. FDM.worldలో మరింత తెలుసుకోండి